నవతెలంగాణ

మహబూబ్‌నగర్

బుధవారం | అక్టోబర్ 16, 2024 | www.navatelangana.com

ఉపాధ్యాయులు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

డీఎస్సీ 2024 ఉపాధ్యాయ నియామకం లో ఎంపికైన ఉపాధ్యాయులు క్రమ శిక్షణ,చిత్త శుద్ధితో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో పోస్టింగ్ లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అంద చేశారు. ఈ సందర్భంగా డీఎస్సీ 2024 ఉపాధ్యాయ నియామకాల్లో మెరిట్ ఆధారంగా ఎంపిక చేసి పోస్టింగ్ అందిన అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. దేశ భవిష్యత్ ఉపాధ్యాయుల పైనే ఉందని,విద్యార్థులకు మంచి బోధనతో విద్యా బోధన అందించాలని కోరారు. కోరుకున్న చోట పోస్టింగ్ వచ్చినా రాక పోయినా విధులు క్రమ శిక్షణ తో నిర్వహించాలని,భవిష్యత్ లో బదిలీ లలో మళ్ళీ అవకాశం వస్తుందని తెలిపారు. జిల్లాకలెక్టర్ చైర్మన్ ,అదనపు కలెక్టర్(రెవెన్యూ) ,జడ్పీసీఈఓ సభ్యులుగా గల కమిటీ మెరిట్ ఆధారంగా అభ్యర్థుల ఆప్షన్ తీసుకొని కమిటీ నియా మకం చేశారు.196 మంది అభ్యర్థులను పోస్టింగ్ ఎంపిక చేసినట్లు డి.ఈ.ఓ వివరించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ మోహన్ రావు,,జడ్పీసీఈఓ వెంకటరెడ్డి,డీఈఓ రవీందర్ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

- బాదేపల్లి మార్కెట్ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి



నవతెలంగాణ - మిడ్జిల్

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రైతులకు అందుబాటులోనే కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలగొద్దని ఉద్దేశంతో వడ్ల కొనుగోలు కేంద్రాలను గ్రామాలలోని ఆరంభిస్తున్నట్లు ఆమె తెలిపారు. రైతులు ఎవరు కూడా దళారులను నమ్మొద్దని రైతులకు సూచించారు. ప్రభుత్వమే వడ్లకు మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని గ్రేడ్ ఏకు 2320 రూపాయలు, గ్రేడ్ బికు 2300 రూపాయలతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. సన్న వడ్లకు 500 బోనస్ ప్రభుత్వమే చెల్లిస్తుందని ఆమె చెప్పారు. రైతులు పండించిన ప్రతి గింజన ప్రభుత్వమే మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని రైతులకు హామీ ఇచ్చారు రైతులందరూ కూడా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే అమ్మాలని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సిద్ధార్థ, పిఎసిఎస్ సి ఓ బాల్ రెడ్డి, డైరెక్టర్లు భాస్కర్ రెడ్డి, భీమయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు మహ్మద్ గౌస్, నాయకులు వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బంగారు, సత్యం గౌడ్,నాయకులు రాములునర్సింలు గుప్త,సత్యం గుప్త, వివిధ గ్రామాలకు చెందిన రైతులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బ్లాక్ స్పాట్స్‌ను ఎస్పీ పరిశీలన



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

జిల్లాలోని జాతీయ రహదారి 44 లో ఎక్కువగా ఆక్సిడెంట్స్ (బ్లాక్ స్పాట్స్) జరిగే ప్రదేశాలను మంగళవారం జిల్లా ఎస్పీ డి జానకి పరిశీలించారు.జిల్లా లోని బాలానగర్ నుండి అడ్డాకుల వరకు జాతీయ రహదారిపై ప్రతిరోజు జరిగే రోడ్డు ప్రమాదాల లో అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆమె తెలిపారు. నివారణ చర్యల్లో భాగంగా పోలీస్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

స్పీడ్ కంట్రోల్: గరిష్ట వేగ పరిమితిని అమలు చేయడం. అధిక వేగంతో ప్రయాణించే వాహనాలను సీసీటీవీల ద్వారా గుర్తించి జరిమానాలు విధించాలని తెలిపారు.

సిగ్నల్స్,హెచ్చరికలు: ప్రమాదకరమైన మలుపులు, అడ్డగూడులు, స్కూల్ జోన్, రోడ్డు పనులు జరుగుతున్న ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులు, సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం నివారణ: మద్యం తాగి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, ,డీఎస్పీ రమణారెడ్డి, నేషనల్ హైవే అథారిటీ అధికారులు, జడ్చర్ల టౌన్ ఇన్‌స్పెక్టర్ ఆదిరెడ్డి, జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున ,అధికారులు పాల్గొన్నారు.

బీసీలను మోసం చేస్తున్న బీజేపీ

నవ తెలంగాణ- మిడ్జిల్



జనాభాలో 62 శాతం ఉన్న బీసీలను మోసం చేస్తున్న బీజేపీ పార్టీకి బీసీల ఓట్లు అడిగే నైతిక హక్కు బీజేపీకి లేదని టీ బీసీజేఎఫ్ అధ్యక్షులు భాస్కర్ ఉన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ, బీజేపీ పార్టీ హిందూ మతం పేరుతో అధికారంలోకి వచ్చి హిందువులుగా జీవిస్తున్న బీసీలను, అధికారానికి, విద్య ఉద్యోగ, అవకాశాలకు దూరం చేస్తూ జనాభాలో 62 శాతం ఉన్న బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు విద్య ఉద్యోగాల్లో ఇవ్వకుండా బీసీ జాతిని మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలు ప్రజలందరూ కూడా బిజెపి చెబుతున్న నిజాలను ఆలోచన చేయాలని సూచించారు. బీసీలలో నేటికీ చాలా కులాలలో చట్టసభలకు అడుగుపెట్టలేదని మతం పేరుతో కులం పేరుతో రాజకీయాలు చేసి గ్రామస్థాయిలో బిజెపి పార్టీ బలపడడానికి మత రాజకీయాలు చేస్తుందని తెలిపారు.ఓసీలకు ఈడబ్ల్యూఎస్ ద్వారా చట్టం కల్పించినట్లే బీసీలకు కూడా 62శాతం పార్లమెంటులో రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో గ్రామస్థాయిలోనే కులాల కచ్చితంగా మతాల కచ్చితంగా బీసీల అందరిని ఏకం చేస్తామని చెప్పారు. బీసీలకు జనాభా ప్రకారంగా రిజర్వేషన్ పెంచండి అని న్యాయంగా అడిగితే జనగణన చేసినంక చేస్తామని ప్రభుత్వాలు చెప్తున్నాయి , ఓసీలలో ఎంతమంది పేదవాళ్లు ఉన్నారు గుర్తించకుండానే పార్లమెంటులో ఐదు శాతం కూడా లేని ఓసీలకు 10 శాతం రిజర్వేషన్ ఎలా చేస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వాలు అట్టడుగు ఉన్న వర్గాలను గుర్తించి రిజర్వేషన్ ఫలాలు అన్ని వర్గాలకు అందే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు.

అద్దె చెల్లించలేదని గురుకుల పాఠశాలకు తాళం


నవ తెలంగాణ- మహబూబ్ నగర్



అద్దె చెల్లించలేదని గురుకుల పాఠశాల భవనానికి తాళం వేసిన సంఘటన మంగళవారం జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. గత 10 నెలలుగా అద్దె చెల్లించలేదని స్థానిక న్యూటౌన్లోని మైనార్టీ బాలుర-2 రెసిడెన్షియల్ పాఠశాలకు ఆ భవన యజమాని తాళం వేసినట్లు సమాచారం.దసరా పండుగ సెలవుల తర్వాత గురుకులానికి వచ్చిన కొంతమంది విద్యార్థులు గేటు బయట పడికాపులు కాశారు. ఈ విషయమై జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి శంకరాచారి వివరణ కోరగా నాలుగు నెలల అద్దెను ప్రభుత్వం మంజూరు చేసిందని, 48 గంటల్లో యజమాని అకౌంట్ లలో పడుతాయని తెలిపారు. మా దృష్టికి తీసుకురాకుండా భవనానికి తాళం వేయడం సరికాదని పేర్కొన్నారు.

ఫీజు రియంబర్స్‌మెంట్ ఏది.. ?

- కరోనా తర్వాత రాని బడ్జెట్
- బడ్జెట్ రాక బారంగా మారిన కళాశాలల నిర్వహణ
- మూసి వేయడానికి సిద్ధం అవుతున్న యాజమాన్యాలు
- విద్యార్థులపై ప్రభావం పడుతున్న వైనం
- మంగళవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కళాశాలను మూసి నిరసన
- ఫీజు రియంబర్స్‌మెంట్ ఇచ్చి ఆదుకోవాలి : విశ్వవికాస్ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్,మనోహర్



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రయివేటు డిగ్రీ ఫీజీ కళాశాలలకు రావల్సిన బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా మంగళవారం నుంచి డిగ్రీ,ఫీజీ కళాశాలలను మూసివేసి యాజమాన్యాలు నిరసన తెలుపుతున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కళాశాలల యాజమాన్యాలు ఈ నిరసనలో పాల్గొంటున్నారు.తెలంగాణ రాష్ట్రంలో 300 డిగ్రీ, పీజీ కళాశాలలు ఉండగా అందులో లక్ష 20 వేల విద్యార్థులు చదువుతున్నారు. ఇంటర్ కళాశాలలు 1200 ఉన్నాయి. ఇందులో లక్ష 80 వేల మంది విద్యార్థులున్నారు. వీరికి మూడేళ్ల కాలంలో రూ. 4 వేల కోట్లు రావాల్సింది.అప్పులు తెచ్చి కళాశాలలు నడుపుతున్న యాజమాన్యాలకు నిర్వహణ బారంగా మారింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 80 డిగ్రీ కళాశాలలో 12వేల మంది ఈ మూడేళ్ల కాలంలో చదువుకున్నారు. పీజీ కళాశాలలు 16 ఉన్నాయి. వీటి పరిధిలో 2వేల మంది చదువుతున్నారు. 1100ల కోట్ల బకా యిలు రావాల్సింది. నాగర్‌కర్నూల్ విశ్వవికాస్ కళాశాలకే రూ. 2 కోట్లు చెల్లించాల్సింది.

ఫీజు బకాయిలు వెంటనే విడదల చేయాలి

చాలా మంది విద్యార్థులు స్కాలర్ షిప్ మీద ఆధార పడి చదువుతున్నారు. జిల్లా వ్యాప్తంగా రూ.1100ల కోట్లు రావాల్సింది. ఫీజు బకాయిలు రానందువల్ల చదువు మానే కంపెనీలకు పోయే పరిస్థితులు ఉన్నాయి. విద్యార్థి చదువు కోల్పోతే దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి.ఫీజు బకాయిలు వెంటనే విడదల చేయాలి

ప్రశాంత్,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి,
మహబూబ్‌నగర్ జిల్లా

బకాయిలు చెల్లిస్తేనే కళాశాలలు నడిచేది

విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దే కళాశాలల యాజమాన్యాలకు బకాయిలు చెల్లించాలి. పాఠాలు నేర్పే మాకు కూడా నెల సరి వేతనాలు అందడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే బకాయిలు చెల్లించాలి.

ఖలీల్, కళాశాల ఆచార్యులు,
విశ్వవికాస్ కళాశాల నాగర్‌కర్నూల్

అప్పులు భారమై

ప్రయివేటు కళాశాలలు నడుపుతున్న యాజమాన్యాలకు అప్పులు బారంగా మారాయి. బ్యాంకులకు ఇఎమ్ఐ చెల్లించ లేకపోతున్నారు. కొన్న పాఠ శాలలు అయితే ఈ ఏడాది వరకు నడిపి కళాశాలలు మూసేసే యత్నంలో ఉన్నాయి. గౌరవమైన వృత్తి అని విద్యారంగంలోకి వచ్చాం. ప్రభుత్వం మాటలు నమ్మి మోసపోయామని యాజమాన్యాలు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులను ఫీజులు అడగలేక ప్రభుత్వాలు ఇవ్వక యాజమాన్యాల పరిస్థితి అడకత్తెరలో పోక మాదిరి అయ్యింది. ఇప్పటికైనా ఫీజు బకాయిలు విడదల చేసి ప్రయివేటు యాజమాన్యాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

కళాశాలల నిర్వహణ బారంగా మారింది

మూడేళ్లుగా ఫీజు బాకాయిలు రాక ఇబ్బందులు పడుతున్నాం.కోట్ల రూపాయలు తెచ్చి పాఠశాలలు నడిపిస్తున్నాం. ప్రభుత్వం బడ్జెట్ ఇవ్వకపోతే పాఠశాలలు నడపడం కష్టం. ఇప్పటికైనా స్పందించి బడ్జెట్ విడదల చేయాలి.

మనోహర్, కళాశాల ప్రిన్సిపాల్,
విశ్వవికాస్ డిగ్రీ కళాశాల నాగర్‌కర్నూల్

ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులతో పాటు ప్రయివేటుగా ఇంటర్, డిగ్రీ, పీజీ చదివే పేద విద్యార్థులకు ఫీజు రియంబర్సుమెంటు ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. యాజమాన్యాలు వసూలు చేసే ఫీజును ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు.విద్యార్థులపై భారం పడకుండా చూస్తామని హామీ ఇచ్చారు. కరోనా వ్యాధి పోయిన తర్వాత 2021 నుంచి ఫీజు రియంబర్సుమెంటు మాటనే పాలకులు ఎత్తడం లేదు.బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఇప్పుడు అప్పుడంటూ.. దాటవేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదేబాటలో నడుస్తోందనే విమర్శలు వస్తున్నాయి.రాష్ట్ర వ్యాప్తంగా 4వేల కోట్లు ఫీజు రియంబర్సు మెంటు కింద రావాల్సింది.మూడేళ్లుగా అప్పులు చేసి నెట్టుకొస్తున్న యాజమాన్యాలు తప్పని పరిస్థితిలో మంగళవారం నుంచి కళాశాలలను మూసివేసి నిరసన తెలుపుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్సుమెంటు నిధులు విడుదల చేయాలని యాజమాన్యాలు కోరుతున్నాయి. పాఠశాలలు బందు అయితే విద్యా ప్రమాణాలపై ప్రభావం పడుతుందని విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మంగళవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కళాశాలల మూసివేస్తున్న సందర్భంగా ప్రత్యేక కథనం.

ప్రభుత్వంతో చర్చలు నడుస్తున్నాయి

ఫీజు బకాయిలు చెల్లింపు విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉంది.యాజమాన్యాలతో చర్చలు నడుస్తున్నాయి.ఆమోదయోగ్యమైన ప్రకటన వచ్చే అవకాశాలున్నాయి.కళాశాలలు బందు చేస్తే..విద్యార్థులు నష్టపోతారు. మానవీయ కోణంలో ఆలోచించి నిరసలను నిలిపి కళాశాలలు నడిపించాలని కోరుతున్నాం.

ఓఎస్‌డి,మధుసుదన్‌రెడ్డి పాలమూరు యూనివర్సిటీ

మహిళా సంఘాలు స్వయం ఉపాధితో ఎదగాలి : కలెక్టర్

- జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి.

పెరటి కోళ్ళు పెంచే షెడ్డు,

సీతాఫల సేకరణ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలన



నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని యన్మంగండ్ల గ్రామంలో మహిళా సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో పెరటి కోళ్ళ పెంచే షెడ్డును సంప్రదించి పరిశీలించారు.కోళ్ళ పెంపకం కోసం మహిళలు ఏవిధంగా కృషి చేస్తున్నారు అని వాటికి ఎలాంటి ధాన్యం వినియోగిస్తున్నారు పూర్తి స్థాయిలో సమాచారం సేకరించి తమ వ్యాపార విధానాన్ని మరింత అభివృద్ధి చెందేలా తగిన సూచనలు చేస్తూ మహిళా సభ్యులను అభినందించారు.బ్రాయిలర్ కోళ్ళ కంటే పెరటి కోళ్ళు ఎక్కువగా మార్కెట్లో కొనుగోలు జరుగుతున్నాయి అని వ్యాపార విదానాన్ని మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మహిళలు పురుషులకు ధీటుగా కూడా ఏ రంగంలోనైనా రాణిస్తారు అనే నినాదంతో ముందుకు సాగుతూ సమాజంలో గుర్తింపు తీసుకురావాలని సూచించారు.మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీతాఫలాల గుజ్జు తయారీపై కేంద్రాన్ని పరిశీలించి అక్కడ సీతాఫలాలు కొనుగోలు జరుగుతున్న విషయంపై ఆరా తీశారు.ఈ వ్యాపార విదానాన్ని మరింత అభివృద్ధి చెందేలా కృషి చేయాలని ఏపీఎం జీవరత్నం సీసీ లకు పలు సూచనలు చేశారు.లింగంపల్లి గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ప్రారంభించిన వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి అక్కడ రైతులకు మద్దతు ధర గురించి వివరాలు సేకరించారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని విద్యార్థులకు మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేదా అని ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో డీఆర్డిఓ నర్సింహులు, ఏపీడీ బోజప్ప, ఎంఆర్వో శ్రీనివాస్ ,ఎంపీడీవో జయరాం నాయక్ ,ఎంపీఓ భద్రు నాయక్, డిప్యూటీ ఎంఆర్వో గాయత్రి ఏపీఎం జీవరత్నం ఏపీఓజ్యోతి కాంగ్రెస్ అధ్యక్షుడు రాంచంద్రయ్య గిర్దావారు కిరణ్ కుమార్, ప్రవీణ్ ,మండల మహిళా అధ్యక్షురాలు బాలమణి ,సీసీలు కాంచన యశోద, రామాంజనేయులు, ఈసీ నర్సింహ చారి పాల్గొన్నారు.

సాంకేతిక విద్యలో పక్క ఉద్యోగాలు : ఎమ్మెల్యే

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



ప్రభుత్వం టాటా కంపెనీ తో అనుసంధానం చేసుకొని రాష్ట్రంలోని ఐటిఐ లో ప్రవేశపెడుతున్న కొత్త సాంకేతిక కోర్సులు చదివిన వారికి పక్కా ఉద్యోగాలు వస్తాయని స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్రంలోని 65 ఐటిఐ లను అభ్యర్ది చేశామని తెలిపారు. దేశంలో పేరుగాంచిన టాటా కంపెనీతో అనుసంధానము చేసుకొని కొత్తగా 6 కోర్సులు ఒకటి లేక రెండు సంవత్సరాలు చదివితే చాలు ఆ కంపెనీ వాలే ఉద్యోగాలు ఇస్తారని తెలిపారు. జిల్లా కేంద్రంలోని పిల్లలమర్రి రూట్లో ఉన్న ప్రభుత్వ ఐటిఐ అప్డేట్ చేస్తూ ఈనెల 23వ తేదీన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా కొత్త కోర్సులు ప్రవేశపెడుతున్నట్లు వారు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ప్రముఖ వ్యాపారవేత్త రత్నం టాటా, అబ్దుల్ కలాం విగ్రహాలను విగ్రహాల ఏర్పాటు పై మున్సిపల్ కౌన్సిల్లో చర్చించి ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల రోడ్లను మరమ్మత్తుల కోసం , కొత్త రోడ్లు వేయడానికి ఈ నియోజకవర్గం వర్గానికి 15 వేల కోట్లు మంజూరు చేసిందని వారు తెలిపారు. మూసి ప్రక్షాళన తరహాలోని ఈ జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ చెరువులు నాళాలపై నిర్మించుకున్న ఇండ్లను తొలగిస్తామని వారు తెలిపారు. నియోజకవర్గంలో తాండాలు ఎస్సీ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం ఫతేపూర్ నుండి మూడున్నర కిలోమీటర్ల పొడవున నాలుగున్నర లక్షల రూపాయలు ఖర్చుపెట్టి కొత్త రోడ్డు వేస్తున్నట్లు వారు తెలిపారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశించిన పథకాలు ఎలాంటి అభివృద్ధికి పనికిరాని వారు ఎద్దేవా చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ సీనియర్ ఎస్ పి వెంకటేష్ ,ఎం సురేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కలాం చిరస్మరణీయుడు



మహబూబ్ నగర్ : అబ్దుల్ కలాం చిరస్మరణీయుడని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం భారతరత్న ఏ.పి.జే.అబ్దుల్ కలాం జయంతి సంద ర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని న్యూటౌన్ చౌరస్తా వద్ద ఉన్న కలాం విగ్రహానికి ఆయన పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, కౌన్సిలర్ ఖాజా పాషా, మోసిన్, రబియాఅంజద్, బుద్దారం సుధాకర్‌రెడ్డి, పాల్గొన్నారు

జడ్చర్ల : జడ్చర్ల పట్టణంలోని మూడవ వార్డు కల్వకుర్తి రోడ్డులో గల మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాలలో వార్డు కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవి ప్రకాష్ ,వార్డ్ ఆఫీసర్ కృష్ణయ్య ,ఉపాధ్యాయునిలు గీతామాధురి, అమిత సంధ్య,అరుణ, సోని, పార్వతి, లావణ్య, నందిని, రమాదేవి, ప్రియాంక ,షహనాజ్, తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ :తుది శ్వాస వరకు భారత్ మాత సేవలో తరించిన యువత భవిత కోసం తపించిన మహా తపస్వి. మాజీ రాష్ట్రపతి, స్ఫూర్తి ప్రదాత, భారతరత్న డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం అని వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం జయంతి సందర్భంగా ఆ మహనీయున్ని స్మరిస్తూ జిల్లా కేంద్రంలోని న్యూ టౌన్ చౌరస్తాలో గల అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమంలో వాగ్దేవి ఐఐటి నీట్ అకాడమీ ఇంచార్జి పావని యాజమాన్య బృందం కోట్ల శివకుమార్, రాఘవేంద్రరావు, నాగేందర్ ,నరేష్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు





గాలి కుంటు వ్యాధి నిరోధక వ్యాక్సినేషన్‌ను ప్రతీ పశువుకు వేయించాలి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

గాలి కుంటు వ్యాధి నిరోధక వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రైతులు వినియోగించుకోవాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం మహబూబ్ నగర్ పట్టణంలోని, వీరన్న పేట మండల పశు వైద్యశాలలో జరిగిన గాలికుంటు వ్యాధి నిరోధక వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా కలెక్టర్ విజయేందిర బొయి తో కలిసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. నవంబర్ 14 వరకు జిల్లాలో నెల రోజుల పాటు పశువులకు ఉచితంగా టీకాలు వేయనున్నట్లు, రైతులు ఈఅవకాశాన్ని వినియోగించు కోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, గొర్రెల పెంపకదారులకు సంఘం అధ్యక్షు లు శాంతన్నయాదవ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

850 పశువులకు గాలి కుంట టీకాలు

నవతెలంగాణ-మిడ్జిల్

మండలంలోని బోయినపల్లి, వేముల ,దోనూరు, గ్రామాలలో 850 పశువులకు వెటర్నరీ సిబ్బందితో డాక్టర్ శివరాజ్ కలిసి పశువులకు గాలి కుంట టీకా వేశారు. .కార్యక్రమంలో గ్రామాలగోపాల మిత్రులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీసీ కళాశాల హాస్టల్ త్వరగా మార్చండి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ పట్టణ కేంద్రం టీచర్స్ కాలనీ లో ఉన్న బీసీ బాలికల కళాశాల హాస్టల్ త్వరగా నూతన బిల్డింగ్‌కు మార్చాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగ మాట్లాడుతూ, రెండు నెలల నుండి మారుస్తామని చెప్పి చేయడం లేదని అన్నారు. పాత బిల్డింగ్ వర్షాలు పడితే కూలిపోవడానికి దగ్గరలో ఉందని అన్నారు. విద్యార్థులు హాస్టల్లో పడుకోవడానికి మరియు ఉండడానికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రెండు నెలల నుంచి షిఫ్ట్ చేస్తామని చెప్తున్నారు.కానీ షిఫ్ట్ చేయడం లేదని విద్యార్థులు మరియు విద్యార్థి సంఘాలు అంటున్నారు. అధికారులు స్పందించి నూతన బిల్డింగ్ త్వరగా షిఫ్ట్ చేయాలని అన్నారు. లేనిచో విద్యార్థులతో కలిసి ఆందోళనకు దిగుతామని అన్నారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్ ఉపాధ్యక్షుడు నందు, డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ భానుప్రసాద్ పాల్గొన్నారు

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ నవాబ్ పేట..

మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ చైర్మన్ మాడమోని నరసింహులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రతాప్ గోపాల్ గౌడ్ శశిధర్ రెడ్డి నర్సింలు బంగ్లా రవీందర్ కారుకొండ గోపాల్ మధుసూదన్ రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి నర్సిరెడ్డి ఏవో కృష్ణ కిషోర్ హనుమంతు వార్డ్ మెంబర్ వెంకటేశ్వర రెడ్డి రాజేందర్ గౌడ్ రుద్రారం రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు .

ఫ్లైఓవర్ పనులు ప్రారంభించాలి

- మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ జానకి

నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో బస్టాండ్ కూడాలి వద్ద నేషనల్ హైవే ఆఫ్ అథారిటీ బాలానగర్ మండల కేంద్రంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా ఫ్లై ఓవర్ మంజూరు కావడంతో మహబూబ్నగర్ జిల్లాఎస్పీ జానకి మంగళవారం ట్రాఫిక్ అంతరాయము కలగకుండా ఫ్లైవుడ్ పనులను ప్రారంభించాలని జాతీయ రహదారి టోల్ ప్లాజా సిబ్బందికి సూచించారు.ఫ్లై ఓవర్ పనులు ప్రారంభించినప్పుడు వాహనదారులకు ప్రజలకుఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలని సూచించారు.జడ్చర్ల సిఐ నాగార్జున గౌడ్. బాలానగర్ ఎస్సై తిరుపాల్ జి పోలీస్ సిబ్బంది ఉన్నారు.



అబ్దుల్ కలాం జీవితం అందరికీ ఆదర్శం: ఎమ్మెల్యే మేఘా రెడ్డి



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

భారత మాజీ రాష్ట్రపతి, క్షిపణి శాస్త్రవేత్త అబ్దుల్ కలాం జీవితం అందరికీ ఆదర్శనీయమని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ మిస్సైల్ మ్యాన్‌గా పేరుగాంచిన గొప్ప శాస్త్రవేత్త అబ్దుల్ కలాం నిరాడంబరుడు, నిగర్వి, బాలల మనస్తత్వం గలవాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆత్మకూర్



కమీషనర్‌ను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి

ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శశిధర్‌ను మంగళవారం మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్, కౌన్సిలర్లు చెన్నయ్య, మహేశ్వరి, పోషన్న, యాదమ్మ , నాగలక్ష్మి, తాబ్సుం బేగం, కో ఆప్షన్ సభ్యులు రియాజ్ అలీ, కిషన్ చంద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలను వారం రోజుల్లో గ్రౌండ్ చేయాలి

- అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆదర్శ సురభి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సురభి

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

2018-19 సంవత్సరంలో స్వయం ఉపాధి కోసం ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ శాఖల ద్వారా మంజూరైన సబ్సిడీ రుణాలు వారం రోజుల్లో గ్రౌండింగ్ అయ్యే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సంక్షేమ శాఖల అధికారులు, లీడ్ బ్యాంక్ మేనేజర్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు గ్రౌండింగ్ కాకపోవడానికి గల కారణాల పై సమీక్షించారు. ఒక్కో శాఖ ద్వారా సంవత్సరం వారీ గా స్వయం ఉపాధికి మంజూరైన రుణాలు, గ్రౌండింగ్ అయిన వివరాలు, ఇంకా మిగిలిపోయిన వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజలకు స్వయం ఉపాధి కల్పించడానికి ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ శాఖల ద్వారా 80 శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేసి సబ్సిడీ డబ్బు అడ్వాన్సుగా బ్యాంకులో జమ చేసినప్పటికీ కేవలం 20 శాతం రుణం ఇవ్వడానికి ఇంత ఆలస్యం ఎందుకని లీడ్ బ్యాంక్ మేనేజర్‌ను ప్రశ్నించారు. 2018-19 సంవత్సరం వారీగా, లబ్ధిదారుడి వారీగా రుణం గ్రౌండింగ్ కాకపోవడానికి గల కారణాలు లిఖిత పూర్వకంగా ఇవ్వాలని సంక్షేమ శాఖల అధికారులను, లీడ్ బ్యాంక్ మేనేజర్‌ను ఆదేశించారు. లబ్ధిదారుల జాబితా తీసుకొని గ్రామం వారీగా మండల అభివృద్ధి అధికారులు బాధ్యత తీసుకొని వారం,పది రోజుల్లో అన్ని రకాల రుణాలు గ్రౌండింగ్ అయ్యే విధంగా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్యూయల్ అకౌంట్ తెరవని లబ్దిదారునికి వెంట ఉండి అకౌంట్ ఓపెన్ చేయించే విధంగా గ్రామీణాభివృద్ధి శాఖ సీసీలకు బాధ్యతలు అప్పగించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, గ్రామీణాభివృద్ధి శాఖ పీడీ ఉమాదేవి, జెడ్పీ సీఈఓ యాదయ్య, ఆర్డీఓ పద్మావతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి సుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

- ఎస్పీ రావుల గిరిధర్ కొత్తకోట పోలీస్ స్టేషన్ తనిఖీ



సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ గిరిధర్

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని ఎస్పీ రావుల గిరిధర్ పోలీసు సిబ్బదికి సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం ఆయన కొత్తకోట పోలీస్టేషన్‌ను సందర్శించారు. ఈసందర్భంగా పోలీస్టేషన్ పరిసరాలు, రిసెప్షన్, లాకప్, మెన్ బ్యారెక్, టెక్నికల్ రూంను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, ఏఏ ప్రాంతాలలో నేరాలు, రోడ్డు ప్రమాదాలు అధికంగా అవుతున్నాయి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వివరాలు, నేరస్థుల ప్రస్తుత పరిస్థితులు తదితర వివరాలు, పెండింగ్ కేసులు, దర్యాప్తు వివరాలను ఎస్సై మంజునాథ్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యత అని ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. కొత్తకోట పట్టణంలో అనుమానిత వ్యక్తులు ఎప్పుడు కనిపించినా వెంటనే తనిఖీ చేయాలని సూచించారు. పెట్రోలింగ్ పటిష్టంగా నిర్వహించాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని, నేరాల కట్టడికి సీసీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలకు చైతన్య పరచాలన్నారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాలలో పట్టణాలలో ప్రజలకు, ప్రజాప్రతినిధులు, యువకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకొని సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు, కొత్తకోట ఇన్చార్జ్ ఇన్స్పెక్టర్, శివకుమార్, ఎస్సై మంజునాథ్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వనపర్తి జిల్లా గోపాల్‌పేట్ మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన 35 మంది బీఆర్ఎస్ నాయకులు వంశీకృష్ణ, లోకా రెడ్డి, చంద్రయ్యల ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో యువతకు ఎక్కడ న్యాయం జరగలేదన్నారు. యువకులు హమాలీ పని చేసుకుని జీవించాల్సిన దుస్థితి పట్టిందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పనకు పెద్దపీట వేస్తుందని అన్నారు. అందుకే కాంగ్రెస్‌పార్టీ పథకాలకు ఆకర్షితులమై ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి పూర్తిస్థాయిలో పనిచేయాలని, ప్రతి ఒక్కరిని పార్టీ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యశీలారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిత్యవసరాల ధరలు తగ్గించాలి

- జమిలీ ఎన్నికలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం
- సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్

నవతెలంగాణ-మదనాపురం

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ, పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తుందని, పెరిగిన నిత్యవసరాల ధరలు తగ్గిస్తూ పెట్రోల్, డీజిల్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్ డిమాండ్ చేశారు. మదనాపురం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువులపై అధికంగా టాక్సీలు పెంచడంతో ధరలు అమాంతంగా పెరిగాయన్నారు. నరేంద్ర మోదీ దేశం కోసం,ధర్మం కోసం అంటూ దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్ముకుంటున్నారన్నారు. నేషనల్ మోనిటేషన్ పైప్‌లైన్ పేరుతో రూ.6లక్షల కోట్ల విలువైన ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేశారని విమర్శించారు. 2024 ఏప్రిల్ నుంచి అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధర బ్యారెల్ కి 89.40 డాలర్ల నుండి 73.59 డాలర్లకు పడిపోయిందని, దాదాపు 18 శాతం మేర తగ్గిందన్నారు. అయినా మోదీ ప్రభుత్వ ఆదేశాల మేరకు చమురు ఉత్పత్తి కంపెనీలు దేశంలో రిటైల్ పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించలేదన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు అధిక ద్రవ్యోల్బణానికి దోహదపడతాయన్నారు. కూరగాయలు, ఆహార ధాన్యాలు, ఇతర నిత్యవసర వస్తువుల ధరలు పెరగడానికి కారణం అవుతాయన్నారు. పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్ర క్యాబినెట్ ఇటీవల ఆమోదించిన ఒకే దేశం, ఒకే ఎన్నిక భావనను సీపీఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. పార్లమెంట్, శాసనసభ, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడానికి తీసుకునే చర్యలు పార్లమెంటరీ ప్రజాస్వామ్య , సమైక్య వ్యవస్థకు విఘాతం కలిగిస్తాయన్నారు. రాష్ట్రాల శాసనసభకు ఐదేళ్ల కాలపరిమితి కల్పిస్తున్న రాజ్యాంగాన్ని ఇది ఉల్లంఘిస్తుందని సూచించారు. రాష్ట్రాల హక్కులను నులిపేసే జమిలీ ఎన్నికలను తిరస్కరించాలని అన్నారు. పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నవంబర్ 15 వరకు సభలు, సమావేశాలు, సదస్సుల ద్వారా ప్రజానీకానికి వివరిస్తూ, ఎండగడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వెంకట్రాములు, విష్ణు, మనివర్ధన్,ప్రసాద్, చెన్నయ్య, మొగిలి, సత్యనారాయణ, లక్ష్మన్న, మన్యం, లక్ష్మీ, హారిక, చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు
- సీఐటీయూలో చేరిన బొలెరో, ట్రాలీ వర్కర్స్



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని బొలెరో, ట్రాలీ ఆటో వర్కర్లు 100 మంది మంగళవారం సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా ఎం. మోహన్ అధ్యక్షతన సీఐటీయూ జిల్లా కార్యాలయంలో బొలెరో, ట్రాలీ వర్కర్స్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పుట్ట ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ మోటారు వెహికల్ యాక్ట్ రద్దు చేయాలన్నారు. భారత న్యాయ సంహిత చట్టంలో డ్రైవర్లను దోషులుగా చిత్రీకరిస్తూ, జరిమానాలు విధిస్తూ, ఎలాంటి ప్రమాదం జరిగిన డ్రైవర్లను జైలుకు పంపే చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లక్షల్లో జరిమానాలు వసూలు చేయాలనే చట్టాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. లైసెన్సులు రద్దుచేసి జీవనోపాధి లేకుండా చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 29 కార్మిక చట్టాలు ఉంటే నాలుగు లేబర్ కోడులుగా తెచ్చారని, కార్మిక వ్యతిరేక లేబర్ కోడులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ కంపెనీ యజమానులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం తన విధానాలను అనుసరిస్తున్నదని విమర్శించారు. సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, వేతనాలు పెంచుకునే హక్కు, బేర సారాలు ఆడే హక్కు, పెన్షన్ హక్కు, బోనస్ హక్కు తదితర హక్కులన్నీ రద్దు చేసే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమా వేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, ఎస్.కృష్ణ, రామకృష్ణ, గంధం కృష్ణయ్య, గుంటి కరుణాకర్, బుచ్చన్న, ఎండి.ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి

నవతెలంగాణ-ఆత్మకూరు

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు, లోయర్ జూరాల ప్రాజెక్టులో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నట్లు ప్రాజెక్టు సూపరింటెండెంట్ సూరిబాబు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం నాటికి జూరాల ప్రాజెక్టులో ఐదు యూనిట్లలో 268.824 మిలియన్ యూనిట్లు , లోయర్ జూరాలలో ఆరు యూనిట్లలో 247.946 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అయినట్లు ఆయన పేర్కొన్నారు.

విలీన సభను జయప్రదం చేయాలి




విలీన సభ పోస్టర్లు విడుదల చేస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

నవతెలంగాణ-ఆత్మకూరు

హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 20వ తేదీన జరుగనున్న విలీన సభను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ నాయకులు పిలుపు నిచ్చారు. మంగళవారం ఆత్మకూరు మండల పరిధిలోని జూరాల గ్రామం, ఆత్మకూరు పట్టణంలోని మార్కెట్ యార్డులో వెల్డింగ్ కార్మిక సంఘం, పాత మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికుల ఆధ్వర్యంలో విలీన సభ గోడపత్రికలను ఐఎఫ్‌టీయూ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసంఘటితరంగాల్లో పనిచేస్తున్న టీయూసీఐ దేశ వ్యాప్త నిర్మాణం కోసం ఐఎఫ్‌టీయూని టీయూసీఐలో విలీనం చేయాలని ఆయా సంఘాల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నాయకులు, ప్రతినిధులు తీర్మానించారన్నారు. కావున ఈవిలీన సభకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు హనుమంతు, వనపర్తి జిల్లా ప్రధా న కార్యదర్శి ప్రసాద్, వివిధ వర్గాల కార్మికులు పాల్గొన్నారు.

నేటి నుంచి పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-ఆత్మకూరు



ఆత్మకూరు మండల పరిధిలోని మూలమల గ్రామంలోని పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు ఆలయ పాలకమండలి సభ్యుడు, ప్రధాన అర్చకుడు శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం పాండు రంగస్వామి, రుక్మిణీ మాత కల్యాణ మహోత్సవం, గురువారం పాండురంగ స్వామి రథోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలకు భక్తులు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి



ఆత్మగౌరవ సభ పోస్టర్లు విడుదల చేస్తున్న మాలమహానాడు నాయకులు

నవతెలంగాణ-వీపనగండ్ల

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఈ నెల27 న నిర్వహించనున్న మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మొలకపల్లి మద్దిలేటి పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలోని మహనీయుల విగ్రహాల ఎదుట మంగళవారం మాలల ఆత్మగౌరవ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ రివ్యూపిటిషన్లను కొట్టివేయడం ప్రజా స్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ప్రాథమిక హక్కులను కాలరాసేలా ఉందన్నారు. ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 గా ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ, రివ్యూ పిటిషన్ దాఖలు చేయడానికి కోర్టు అనుమతించి ఉంటే కోర్టులపై సామాన్య ప్రజలకు నమ్మకం పెరిగేదన్నారు. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో సుప్రీంకోర్టు తీర్పు శిలా శాసనం కాదన్నారు. దేశంలో మనువాద ప్రభుత్వాలు దళితుల ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. మాలల ఆత్మ గౌరవ సభను జయప్రదం చేసేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం ఎస్సై రాణిని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్ర మంలో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి సహదేవుడు, మాల ఉద్యోగ సంఘం నాయకులు జెట్టి వెంకటస్వామి, మాజీ సర్పంచ్‌లు రామేశ్వరరావు, వీరయ్య, సంపత్‌రావుపల్లి, మాల మహానాడు గ్రామ అధ్యక్షుడు మోజర్ల నాగమణి, చిన్న కురుమయ్య, చెన్నయ్య, జెట్టి కేశవులు తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు చేసే వారిపై చర్య తీసుకోండి

- పోలీసులకు కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు



ఎస్సైకి ఫిర్యాదు కాపీ అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు సంత స్థలం విషయంలో సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసిన వారిపై చర్య తీసుకోవాలంటూ మంగళవారం పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్‌సాగర్, నాయకులు దయాకర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజల స్వప్రయోజనాలను నాశనం చేసిందని, దేవాలయం పేరిట ఉన్న భూమిని, పూజారుల పేరిట మార్చిందని ఆరోపించారు. ప్రజల జీవనోపాధికి ఇబ్బంది కలగకుండా స్థలం మున్సిపాలిటీకి చెందేలా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కృషి చేస్తున్నారన్నారు. అలాంటి వ్యక్తిపై సోషల్ మీడియా వేదికగా కొందరు తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదన్నారు. స్థలం విషయంలో పూజారులకు, ప్రభుత్వ అధికారులు, ఎమ్మెల్యేపై హైకోర్టు ఇచ్చిన కాపీని వక్రీకరించి సంత స్థలం పూజారులకే దక్కే విధంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి, అధికారులు లిఖిత పూర్వకంగా హై కోర్టుకు రాసి ఇచ్చారాని తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై తగు చర్య తీసుకోవాలని ఎస్సై హరిప్రసాద్ రెడ్డికి ఫిర్యా దు చేసినట్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

విద్యుత్ షాక్‌తో మృతి చెందిన వనపర్తి పట్టణానికి చెందిన నాగవరం మంగలి కృష్ణయ్య కుటుంబానికి ఆ శాఖ తరపున రావాల్సిన రూ.5 లక్షల చెక్కును ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మంగళవారం బాధిత కుటుంబానికి అందజేశారు. విద్యుత్ శాఖ నుంచి రావలసిన రూ.5 లక్షల పరిహారాన్ని ప్రత్యేక చొరవ తీసుకొని మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. చెక్కును స్థానిక కౌన్సిలర్ జయసుధ మధు గౌడ్ సమక్షంలో బాధిత కు టుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహేష్, వార్డ్ కౌన్సిలర్ జయసుధ మధుసూదన్ గౌడ్ సింగిల్ విండో డైరెక్టర్ నాగేశ్వర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉమేష్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించండి

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వనపర్తి పట్టణంలో వాల్మీకి విగ్రహం ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని సంఘం నాయకులు మంగళవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘం నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం సభ్యులు డి.నారాయణ, బోయ మురళి, ఉమ్మల రాములు, దేవన్న నాయుడు, సింగోటం నాయుడు, ఎర్ర రవి, ఎం.వెంకటేష్, ఎం.రాఘవేంద్ర, రవి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రేవల్లి మండలం బండరావిపాకులకు చెందిన బక్కయ్య, నాగమ్మ దంపతులు ఈనెల 11వ తేదీన విద్యుదాఘాతంతో మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని మంగళవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరామర్శించి, ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. దంపతులిద్దరూ మృతి చెందడంతో కుటుంబం ఆదెరువు కోల్పోయిందని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కుటుంబానికి ప్రభుత్వ పరంగా సహాయ, సహకారాలతో పాటు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని ప్రభుత్వ పథకాల లబ్ధిలో కుటుంబానికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన పోశయ్య అనారోగ్యంతో మృతి చెందాడన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రేవల్లి మండలాధ్యక్షుడు పర్వతాలు, మాజీ సర్పంచ్ సత్యశీలా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హోటల్ ప్రారంభం

వనపర్తి పట్టణంలో ఏర్పాటుచేసిన ఎస్‌కెవై 7 హోటల్‌ను మంగళవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగ కల్పనతో పాటు స్వయం ఉపాధి పైన కూడా దృష్టి సారించి ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టణ మైనారిటీ నయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
బుధవారం | అక్టోబర్ 16, 2024 | www.navatelangana.com



భూసార పరీక్షలపై అవగాహన

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ మండలం తూడుకుర్తి గ్రామంలో రైతులకు భూసార పరీక్షలపై పాలెం వ్యవసాయ కళాశాల శిక్షణ విద్యార్థులు అవగాహన కల్పించారు. 'జాతీయ సేవా పథకం' ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా, 2వ రోజు ఈ కార్యక్రమం చేపట్టినట్లు డాక్టర్ ఈటెల సత్యనారాయణ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు రెండేళ్ల కోసారి భూసార పరీక్ష చేసుకోవాలని సూచించారు. భూసార పరీక్ష చేసుకోవడం వలన పోషకాల మోతాదు తెలుసుకొని దానికి అనుగుణంగా సేంద్రియ, రసాయన ఎరువులు వేసుకోవాలని చెప్పారు. అదేవిధంగా రైతులు పంటలేని సమయంలో తమ పొలంలోని మట్టి నమూనాను సరైన పద్ధతిలో సేకరించి, పరీక్షల కొరకు పాలెం వ్యవసాయ కళాశాలకు పంపాలని కోరారు. పంటలకు పురుగుమందు పిచికారి చేయు సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను శిక్షణ విద్యార్థులు రైతులకు వివరించారు.

ఈడబ్ల్యూఎస్ అందరికీ వర్తింపచేయాలి

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్



నవతెలంగాణ-కందనూలు

ఈడబ్ల్యూఎస్ అందరికీ వర్తింపచేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు కాళ్ల నిరంజన్ డిమాండ్ చేశారు. మంగళ వారం జిల్లా కేంద్రంలో బీసీ కార్యాలయంలో బీసీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా అగ్రకులాల వారు 7శాతానికి మించిలేరని, అందులో 2శాతానికి మించి పేదలు లేరని, విద్య ఉద్యోగాల్లో 10శాతం రిజర్వేషన్లు ఎలా కేటాయిస్తారని మండిపడ్డారు. పోటీ పరీక్షల్లో ఎక్కువ మార్కులు వచ్చిన బీసీ అభ్యర్థుల కంటే తక్కువ మార్కులు వచ్చిన అగ్రకులాలకు ఉద్యోగాలు లభించాయన్నారు. తమిళనాడు, బీహార్ ఈడబ్ల్యూఎస్ అమలు చేయడం లేదని తెలంగాణలో సబండ కులాల జనగణన చేపట్టి ధమాషా ప్రకారం అన్ని సామాజిక వర్గాల ప్రజలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. 50ఏళ్లుగా బీసీ కుల గణన చేపట్టాలని, విద్యా, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక, రాజకీయ, పారిశ్రామిక రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని దేశవ్యాప్తంగా నినదిస్తున్నా పట్టించుకోని కేంద్రం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ 10శాతం ఎలా కల్పిస్తోందని ప్రశ్నించారు. ఆర్థికంగా వెనుకబడ్డ అన్ని కులాలకు 10శాతం రిజర్వేషన్లు అందించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్, నిరంజన్ యాదవ్, పబ్బతి శ్రీనివాసులు, సదుర్ల తిరుపతయ్య, నేష లక్ష్మయ్య, సుధాకర్ గౌడ్, రాము, నవీన్, మధు తదితరులు పాల్గొన్నారు.

జడ్పీహెచ్ఎస్ బాలుర గ్రౌండ్ నుండి లిటిల్ ఫ్లవర్ స్కూల్ వరకు టార్చ్ రిలే

- సీతారాం జిల్లా యువజన, క్రీడల అధికారి



నవతెలంగాణ-కందనూలు

తెలంగాణలో క్రీడలు, క్రీడా కార్యకలాపాలను ప్రోత్సహించడానికి, క్రీడలను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లడానికి ప్రతిష్టాత్మకంగా గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో వివిధ విభాగాలలో రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి కప్-2024 నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి సీతారాం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ తెలంగాణ యువతకు అవగాహన కల్పించేందుకు 2024 అక్టోబర్ 3న తెలంగాణ ముఖ్యమంత్రి చేతుల మీదుగా క్రీడాకారులు/అథ్లెట్లతో ప్రారంభించి సింబాలిక్ టార్చ్ రిలే కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించింది. ర్యాలీ 33 జిల్లాల ప్రధాన కార్యాలయాలను దాటి 2,380 కిలోమీటర్ల మేర రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతుంది. దీనికి సంబంధించి, పైన పేర్కొన్న కార్యక్రమం 12వ రోజు అంటే ఈనెల 18 ఉదయం 9గంటలకు నాగర్‌కర్నూల్ జిల్లాలో షెడ్యూల్ చేయబడింది. నాగర్‌కర్నూల్‌లోని జడ్పీహెచ్ఎస్ బాయ్స్ గ్రౌండ్ నుండి లిటిల్ ఫ్లవర్ స్కూల్ వరకు ర్యాలీ నిర్వహించబడుతుంది. కావున 14ఏళ్ల పైబడిన క్రీడాకారులు, క్రీడా సంఘాలు, జిల్లాకు చెందిన జాతీయ, అంతర్జాతీయ క్రీడాకా రులు, సీనియర్ ప్లేయర్స్, శిక్షణార్థులు, అకాడమీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గెల్వలాంబ మాత యూత్ అధ్యక్షుడిని ఎన్నిక



నవతెలంగాణ-వంగూరు

గత రెండు సంవత్సరాల నుండి యూత్ అధ్యక్షుడిగా పదవి అయిపోయిన సందర్భంగా మరల ఏకగ్రీవంగా సుంకర శెట్టి శివుడునీ అధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా గుడ్లనర్వ సుమన్, కోశాధికారిగా మహేష్, రాఘవేందర్, ప్రధాన కార్యదర్శిగా బాలగౌడ్, అజయ్, ముఖ్య సలహాదారునిగా మహేష్, వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా యూత్ ఏ విధంగా ముందుకు సాగిందో అందుకు భిన్నంగా మేము కూడా నడుంబిగించి ముందుకు తీసుకెళ్లే ప్రయత్నంలో మా వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నరసింహ, అనిల్, మహేందర్, తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌కు వినతి..



నవతెలంగాణ-వెల్దండ

వెల్దండ మండలం పరిధిలోని చేరుకూర్ గ్రామ రెవెన్యూ శివారులో గల భూమినీ ఇతరుల అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తహసీల్దార్ కార్తీక్ కుమార్‌కు మాధవి అనే మహిళ మంగళవారం వినతిపత్రం అందజేశారు. నా పేరిట ఉన్న భూమిని నా ప్రమేయం లేకుండా ఇతరుల పేరిట ఈ విధంగా మార్చారో ఎంక్వయిరీ చేసి నాకు న్యాయం చేయాలని వినతిలో పేర్కొన్నారు.

పీఏసీఎస్‌ను డీసీసీబీ బ్యాంకుగా మార్చాలి

- వైస్ చైర్మన్ మెరుగు రాజు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

పీఏసీఎస్‌ను డీసీసీబీ బ్యాంకుగా మార్చాలని పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెరుగు రాజు డీసీసీబీ చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డిని కోరారు. మంగళ వారం వనపర్తి జిల్లా కేంద్రం లోని మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి స్వగృహంలో సింగిల్ విండో గండు శీను మర్యాదపూర్వకంగా కలిశారు. మామిళ్ళపల్లి విష్ణు వర్ధన్ రెడ్డికి కండువాతో సన్మానించారు. అనంతరం ఆయన పెద్దకొత్తపల్లి మండలంలో ఉన్న పీఏసీఎస్ ను డీసీసీబీ బ్యాంకుగా మార్చాలని, అందువల్ల రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. మామిడిపల్లి విష్ణువర్ధన్ రెడ్డి వెంటనే స్పందించి డీసీసీబీ బ్యాంకుగా మారుస్తామని హామీ ఇచ్చారు. అందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రంథాలయాల సంస్థ జిల్లా చైర్మన్‌కు సన్మానం



నవతెలంగాణ-అచ్చంపేట

నాగర్‌కర్నూల్ జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్‌ను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సన్మానించారు. మంగళవారం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దమోదర్ రెడ్డిలతో కలిసి రాజేందర్ మంత్రి జూపల్లి కృష్ణారావును, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను రాజేందర్ హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రంథాలయం చైర్మన్‌గా అవకాశం ఇచ్చినందుకు మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో గ్రంథాలయాల వ్యవస్థను పటిష్టం చేయాలని, నిరుద్యోగులకు పాఠకులకు గ్రంథాలయాలు కరదీపికగా ఉపయోగపడాలని మంత్రులు సూచించినట్లు వారు తెలిపారు.

నూతన ఉపాధ్యాయులు..

అంకితభావంతో పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించాలి
- నూతన ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ ద్వారా పోస్టింగ్ ప్రక్రియ పూర్తి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నూతన ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్, డీఎస్సీ కమిటీ చైర్మన్ బాదావత్ సంతోష్ అన్నారు. డీఎస్సీ-2024 ద్వారా జిల్లాలో ఎంపికైన 210మంది నూతన ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ విధానంలో వారికి పాఠశాలలను కేటాయింపుల ప్రక్రియ పూర్తయ్యిందని తెలిపారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారులు సబ్జెక్టుల వారీగా కౌన్సిలింగ్ నిర్వహించి నూతన ఉపాధ్యాయ అభ్యర్థులకు పాఠశాలల కేటాయింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా చేపట్టి పూర్తి చేసినట్లు తెలిపారు. కౌన్సిలింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించి, నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులకు పాఠశాలల కేటాయింపు ఉత్తర్వులను అందజేశారు. కౌన్సిలింగ్ ప్రక్రియను, పాఠశాలలు



ఉపాధ్యాయ ఖాళీల వివరాలను డీఈఓ గోవిందరాజులు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల విద్యార్థుల సంఖ్య, ఖాళీలను వివరాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయ అభ్య ర్థుల పోస్టుల భర్తీ కోసం ఇప్పటికే నాగర్‌కర్నూల్ జిల్లాలో ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ పోస్టుల ఆధారంగా అత్యంత పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వ హించి, అభ్యర్థులకు పాఠశాలల కేటాయింపు ఉత్తర్వులను అందజేశారు. 129 మంది ఎస్జిటి ఉపాధ్యాయులను జిల్లాలో ఖాళీగా ఉన్న ప్రాథమిక పాఠశాలలకు, 13 మంది భాష పండిత్ ఉపాధ్యాయులు, 66 మంది వివిధ సబ్జెక్టుల స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను ఉన్నత పాఠశాలలకు, ఇద్దరు వ్యాయామ ఉపాధ్యా యులకు ఖాళీగా ఉన్న పాఠశాలలకు కేటాయింపుల ఉత్తర్వులను అందజేశారు. ఉత్తర్వులు అందుకున్న నూతన ఉపాధ్యాయులు బుధవారం నుండి తమకు కేటాయించిన పాఠశాలలకు హాజరై రిపోర్ట్ చేయాలని కలెక్టర్ సూచించారు. నూతన ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్య అందేలా కృషి చేయాల్సిన బాధ్యత వహించాలని సూచించారు. ప్రభుత్వ విద్యలో జిల్లాను రాష్ట్ర స్థాయిలో ముందుంచేలా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని నూతన ఉపాధ్యాయులను కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, డీఈఓ గోవిందరాజులు, నోడల్ అధికారి కురుమయ్య, ఏసీ రాజశేఖర్ రావు, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, సెక్టోరియల్ అధికారులు వెంకటయ్య, షర్ఫు ద్దీన్, నూరుద్దీన్, మురళీధర్ రెడ్డి, శోభారాణి, డీఎస్ఓ రాజశేఖర్ రావు, ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ శివప్రసాద్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్ల శెట్టి, వెంకటయ్య నరసింహులు, నూతన ఉపాధ్యాయుల కౌన్సిలింగ్ ప్రక్రియను వివిధ సంఘాల నాయకులు పాల్గొని పరిశీలించారు.

ప్రజా పోరాటాలను ఉధృతం చేద్దాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

నవతెలంగాణ-పెంట్లవెల్లి



ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు పిలుపునిచ్చారు. మండల ప్రథమ మహాసభ మండల కేంద్రంలోని హై స్కూల్ ఆవరణంలో మంగళవారం ఎస్.హనుమంతు అధ్యక్షతన నిర్వహించారు. మహాసభకు ముందుగా ప్రారంభ సూచికంగా నూతనంగా ఏర్పాటు చేసిన సీపీఐ(ఎం) జెండాను జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు ఆవిష్కరించారు. అనంతరం మండల కేంద్రంలో పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల మధ్యల మతోన్మాదాన్ని పెంచుతూ మత ఘర్షణలు సృష్టిస్తుందని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. సంపన్న వర్గాలకు ఊడిగం చేస్తూ, కార్మికుల, ప్రజల కడుపు కొడుతుందని విమర్శించారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా చేసి కార్మిక వర్గం కడుపు కొడుతున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి, మహాలక్ష్మి ఉచిత బస్సు సౌకర్యం తప్ప, రైతు రుణమాఫీ అరకొర చేసి చేతులు దులుపుకుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉధృత పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు, డి.ఈశ్వర్, శ్రీనివాసులు, ఎల్లగౌడ్, తిమ్మస్వామి, కొల్లాపూర్ మండల కార్యదర్శి బి.శివవర్మ, సలీం, అబ్దుల్లా, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆలయ పునర్నిర్మాణ పనులను ప్రారంభం



నవతెలంగాణ-అచ్చంపేట

శ్రీశైలం ఉత్తర ద్వారంగా ప్రసిద్ధిగాంచిన మండల పరిధిలోని ఉమామహేశ్వరం గుట్టకింద బోగమహేశ్వరంలో పంచలింగల ఆలయ పునర్నిర్మాణం పనులను ఉమామహేశ్వరం దేవస్థాన కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి మంగళ వారం ప్రారంభించారు. పర్యటక ప్రాంతంగా ఉమామహేశ్వర క్షేత్రాన్ని అభివృద్ధి పరచి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తామన్నారు. వివిధ ప్రాంతాల నుంచి ఉమామహేశ్వరం దర్శనానికి వచ్చే భక్తులకు, పర్యాటకులకు అన్ని వసతులు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఆలయం అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రత్యేక చొరువ చూపుతున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి డైరెక్టర్ పవన్ కుమార్, మాజీ చైర్మన్ లచ్చు నాయక్, కార్యనిర్వహణ అధికారి శ్రీనివాస్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణ నాయక్, జబ్బు వెంకట్, శివ, నరసింహ, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా భారతరత్న అబ్దుల్ కలాం జయంతి

నవతెలంగాణ-కందనూలు

జిల్లా ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగస్తులు ఆ సంఘ భవనంలో భారత 11వ రాష్ట్రపతి భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ ఏపీజే అబ్దుల్ కలాం 1931 అక్టోబర్ 15న తమిళనాడులోని రామే శ్వరంలో పేద కుటుంబంలో జన్మించినారని, చిన్నతనంలో పేపర్ బాయ్‌గా కూడా పని చేస్తూ తన విద్యా భ్యాసాన్ని కొనసాగించి అకుంఠిత దీక్షతో, కఠోర శ్రమతో తన విద్యాభ్యాసాన్ని కొనసాగించినారని, నిరంతరంగా అన్ని గ్రంథాలను చదవడంతో పాటు అత్యంత ప్రతిభా పాటవాలతో డీఆర్‌డీఓలో, ఇస్రోలో పనిచేసి భారతదేశాన్ని అంతరిక్షంలోకి సాటిలైట్‌ను పంపగలిగే సామర్థ్యం ఉన్న దేశాల్లో చేర్చగలిగారని, అగ్ని, పృథ్వి లాంటి క్షిపణుల తయారు చేయడంలో కీలకపాత్ర వహించి మిస్సైల్ మెన్‌గా ప్రసిద్ధిగాంచి తద్వారా దేశ భద్రతకు అవసరం అయిన క్షిపణి వ్యవస్థను సృష్టించిన అద్భుత వ్యక్తి అని, కలలు కనండి వాటిని నిజం చేసుకోండి అని యువతకు స్ఫూర్తిదాయక సందేశాన్ని ఇచ్చిన బహుముఖ ప్రజ్ఞాశాలి, మహనీయుడన్నారు. వారికి పిల్లల మీద గల ప్రేమను, వారు పిల్లలకు అందించిన



ప్రోత్సాహాన్ని గుర్తించి చాలా దేశాలు వారి పుట్టినరోజును ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా నిర్వహిస్తున్నాయని, అది భారత పౌరులందరికీ గర్వకారణమని తెలిపినారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, మండల అధ్యక్షులు బుసి రెడ్డి, సుధాకర్ రెడ్డి, కార్యదర్శి యుగంధర్ రెడ్డి, పాండు, వెంకట్ రెడ్డి, పోల శ్రీను, వీరేశలింగం, నారస్ రెడ్డి, జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలల యాజమాన్యాలతో చర్చించాలి

- బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాలతో చర్చించి, విద్యార్థులు నష్టపోకుండా చూడాలని బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని విశ్వ వికాస్ డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీజ్ రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ బకాయిలను నూతన ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో సిబ్బందికి, భవన కిరాయిలు చెల్లించలేక యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. గత మూడేళ్ల నుంచి ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ప్రవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చాయన్నారు. కాలేజీల బంద్‌తో తరగతులు, సెమిస్టర్ పరీక్షలు ఆలస్యం అయ్యి విద్యార్థులు నష్టపోవాల్సి వస్తుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫీజ్ రియంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయడంలో విఫలమైందన్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం డిగ్రీ కాలేజీల యాజమాన్యాలతో చర్చించి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. లేని యెడల అన్ని విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు కలుపుకొని పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

మున్సిపాలిటీ అధికారులపై కౌన్సిలర్ ఆక్రోశం..?

- బురదమయంగా వీధులు.. మా గోడును పట్టించుకోరా..
- సమస్యను పరిష్కరించాలంటూ గ్రామ ప్రజలు వేడుకోలు



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని నాగనూలు గ్రామంలో వర్షం డ్రైనేజీ నీరు రోడ్లపైకి చేరి ప్రజలకు, పాదచారులకు ఇబ్బందిగా ఉందని మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకపోయిన పట్టించుకోవడం లేదని కౌన్సిలర్ సుల్తాన్ ధ్వజమెత్తారు. గ్రామంలో ఉన్న సమస్యను పరిష్కరించాలంటూ మున్సిపాలిటీ అధికారుల చుట్టూ పలుమార్లు తిరుగుతూ ఫిర్యాదు చేసినప్పటికీ నేడు రేపు అంటూ కాలయాపన చేస్తున్నారు.

తప్ప సమస్యను పరిష్క రించడం లేదని 5వ వార్డ్ కౌన్సిలర్ సుల్తాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబుకు, ఏఈకి స్వయానా కౌన్సిలర్ ఫిర్యాదు చేసినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన చెందారు. చీకటి పడితే చాలు వీధి లైట్లు లేకపోవడం, రోడ్లపై వర్షం, డ్రైనేజ్ చేరడంతో బురదగా మారి కాలనీ ప్రజలు అవస్థలు పడుతున్నార న్నారు. దసరా పండుగ దృష్ట్యా గ్రామంలో తాత్కాలిక పనులైనా చేపట్టాలని మొరపెట్టుకున్నా అధికారులు పెడచెవిన పెట్టారని వాపోయారు.

గ్రామంలో సమస్య ఉందని ఒక కౌన్సిలర్‌గా తాను చెప్పినా పట్టించుకోకపోవడం ఏంటని..? కనీసం గౌరవ మర్యాదలు మరిచి అహంకారంగా ప్రవర్తిస్తున్న అధికారుల తీరుపై ఘాటుగా ఆక్రోశించారు. ఇకనైనా మునిసిపాలిటీ కమిషనర్, తమ సిబ్బందితో నాగనూలు గ్రామంలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్క రించకపోతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాల్సి వస్తుందని మంగళవారం ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీ నియామకం

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని చిన్న కార్పాముల గ్రామంలో మంగళ వారం స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో నాగేంద్రం, గ్రామ సెక్రెటరీ ఎర్రన్న ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీని ఎన్నుకునట్లు స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఆధార్ కార్డు జిరాక్స్‌ను గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేయాలని, ఈ సదావకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్లుగా పి.విష్ణువర్ధన్ రెడ్డి, శేఖర్, లక్ష్మీ దేవమ్మ, అలివేలమ్మ, ఎండి.వజీర్‌లను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు తప్పనిసరి

- పశువైద్యాధికారి ఉదయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-తిమ్మాజిపేట

రైతులు పశువులకు సీజన్‌లో సోకే గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయించడం తప్పనిసరి అని పశు వైద్యాధికారి ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని చేగుంట, కోడుపర్తి, ఆర్‌సి తండాలలో మంగళవారం పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు గ్రామాలలో శిబిరాలు నిర్వహించి 488 తెల్లజాతి, 285 నల్లజాతి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశామన్నారు. గ్రామాలలో నిర్వహించే పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి శ్రావణి, సిబ్బంది తిరుపతయ్య, విజయ లలిత, యాదగిరి, శాంతయ్య, గోపాల మిత్రలు స్వామి, మన్మధ చారి ఉన్నారు.



పెద్దకొత్తపల్లి : ప్రతి రైతు ఈ సీజన్‌లో పశువులకు గాలికుంటు వ్యాధి సోకుతుందని అందుకోసం ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశువులకు ఇప్పించి పశువులను రోగాల బారి నుండి రక్షించుకోవాలని మండల ఇన్చార్జి పశువైద్యాధికారి డాక్టర్ మధు మంగళ వారం తెలిపారు. మండల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ శైలజ, ఓఎస్ కరుణాకర్ రెడ్డి, బాలమిత్ర యాదగిరి, రైతులు పాల్గొన్నారు.



వెల్దండ : రైతులు తమ పశువులకు ప్రభుత్వం ద్వారా అందించే గాలికుంటు టీకాలను తప్పనిసరిగా వేయించాలని జిల్లా పశు వైద్యాధికారి జీవీ.రమేష్ అన్నారు. మంగళవారం మండలంలోనీ బైరాపూర్, రాచూర్, కోట్ర గ్రామాలలో గాలికుంటు వ్యాధి నివారణ కొరకై టీకాలు వేశారు.కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్, సిబ్బంది నరేష్ రెడ్డి, వెంకన్న, రియాజ్, నరసింహ, శ్రీను, తిరుపతయ్య, మొగులయ్య, బాలు, సాయిబాబా, విజయేందర్, రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నారాయణపేట
బుధవారం | అక్టోబర్ 16, 2024 | www.navatelangana.com

ఆర్టీసీ బస్సు నడిపించాలని రోడ్డుపై నిరసన



నవ తెలంగాణ - క్రిష్ణా

ఆర్టీసీ బస్సు చేరని గ్రామాలు నేటికీ కూడా అనేక గ్రామాలు ఉన్నాయని, ప్రతి గ్రామానికి బస్సు నడిపించాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదని తంగడిగి గ్రామ స్థానికులు నిరసన చేశారు. మండల పరిధిలోని తంగడిగి గ్రామంలో మంగళవారం స్థానికులు రోడ్డుపై వాహనాలను ఆపి నిరసన చేశారు. రోడ్డు మార్గం ఉన్న గ్రామాలకు బస్సు నడపడంలో ఆర్టీసీ అధికారులు ఆసక్తి కనబర్చడంలేదని తెలిపారు. బస్సు నడపాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారన్నారు. క్రిష్ణా నుంచి గ్రామానికి బీటీ రోడ్డు ఉందని తంగడిగి గ్రామా మార్గంలో కుసుమూర్తి, అయినపూర్, సుకూర్ లింగంపల్లి గ్రామాలకు కేంద్రంగా ఉన్న తంగడిగి గ్రామం నుంచి ప్రజలు జిల్లా, మండల కేంద్రాలకు ఆస్పత్రల పనిలకొరకు నిత్యం వందల మంది రాకపోకలు నిర్వహిస్తుంటారన్నారు. చదువుకునే విద్యార్థులకు పై చదువులు కొరకు పట్టణానికి చేరుకోవడానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో చదువులు ఆగమగుతున్నావని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు, కరోనకు ముందు తంగడిగి గ్రామము వరకు నడిపిన బస్సును ఆ తర్వాత కృష్ణ వరకే పరిమితం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు, ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నామన్నారు, డయల్ యువర్ డిఎం చరవాణి ద్వారా కూడా తంగిడి గ్రామానికి బస్సు నడపాలని గ్రామ ప్రజలు ఫోన్ల ద్వారా విన్నవించడం జరిగిందని అధికారులు మాత్రం చేస్తాం చూస్తామన్న కాడికి ఉన్నారని స్థానికులు వాపోయారు. అధికారులు స్పందించి ఆర్టీసీ బస్సును నడిపించేలా చర్యలు చేపట్టాలని గ్రామానికి చెందిన ప్రజలు కోరుకుంటున్నారు. ఈ నిరసనలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చెట్టే ఆనంద్, గుంతులు బాబు, నాగప్ప, కున్ని నర్సింగప్ప, చాకలి అంజప్ప, పంచ బాలప్ప, మారుతి, మహమ్మద్ తదితరులు ఉన్నారు.

రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని సావర్కర్ చౌరస్తాలో మంగళవారం ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు, వాహన చోదకులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ కానిస్టేబుల్ నరేష్ మాట్లాడుతూ వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. మద్యపానం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంటుందన్నారు. జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. కావున వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానా తో పాటు జైలుకు పంపించడం జరుగుతుందని తెలిపారు. మద్యపానం సేవించడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఏక్కువ ఉంది కాబట్టి వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను. వాహనదారులు మెయిన్ రోడ్డు పై వాహనాలను పార్కు చేయరాదు. టూ వీలర్స్‌పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను మరియు కూలీలను ఎక్కించుకోరాదు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదు. రాష్ డ్రైవింగ్ చేయరాదు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ట్రాఫిక్ కానిస్టేబుల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు నరేష్, గోవింద్ రెడ్డి, వాహనదారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

రతన్ టాటా సేవలు మరవలేనివి

- పీస్ ఏంజెల్స్ కరస్పాండెంట్ కే.మల్లేష్



నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలోని పీస్ ఏంజెల్స్ పాఠశాలలో మంగళవారం ఇటీవల మరణించిన రతన్ టాటా చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కస్బె మల్లేష్ మాట్లాడుతూ రతన్ టాటా స్వచ్ఛంద సంస్థలు కరోనా టైం లో మన దేశానికి 500 కోట్ల రూపాయలు విరాళాలు ఇవ్వడంతో పాటు ప్రజలకు అనేక సేవలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తిరుపతయ్య, ప్రిన్సిపాల్ రఘు జీవన్, సంధ్యరాణి, రేమతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పత్తి వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ - మక్తల్

రైతులు పండించిన పత్తి వరి కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు భగవంతు అన్నారు. ఏఐపీకేఎస్ మక్తల్ ఏరియా అధ్యక్షులు ఆనందు అధ్యక్షత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు భగవంతు హాజరై మాట్లాడుతూ రైతులు పండించిన పత్తి వరి కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని పెండింగ్ లో ఉన్న రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేస్తూ ఆరుగలం కష్టపడి పండించిన పత్తి ప్రైవేట్ మిషన్ ఏజెంట్లకు 4000 నుండి 6000కు అమ్ముకుంటున్నారు ప్రభుత్వము సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం ఇచ్చిన మద్దతు ధర క్వింటాల్కు 7521 రూపాయలు ఇస్తుందన్నారు. ప్రైవేట్ కమ్ముకుంటే క్వింటాలుకు రైతు 2000 నుండి 3,500 వరకు నష్టపోతాడు రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంట ఎకరాకు 15 కింటాలు ఉండేది కానీఅధిక వర్షాలకు తెగుళ్ళకునష్టపోయి ఎకరాకు మూడు కింటలు వస్తుంది ప్రకృతి వైపరీత్యాల వలన అధిక వర్షాల వలన ఇటు దళారుల వలన రైతులు నష్టపోతున్నారని తెలిపారు. రైతు భరోసా వర్షాకాలం పంట పెట్టుబడి సాయం లేక ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులతో తెచ్చుకొని వర్షాకాలం పంట పండించుకున్నారని తెలిపారు. ఇప్పుడు అనురాధకార్తి వస్తే మళ్లీ రబీ సీజన్ ప్రారంభం కాబోతున్నదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పత్తి ,వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. తక్షణమే రెండు లక్షల రుణమాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలి

నవతెలంగాణ - నారాయణపేట



సంస్కృతి సాంప్రదాయాల గురించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేయాలని నారాయణపేట అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జకియా సుల్తానా అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో న్యాయ సేవా సంస్థ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా న్యాయమూర్తి జూనియర్ సివిల్ జడ్జి జకియ సుల్తానా హాజరై మాట్లాడుతూ బాలికలకు గుడ్‌టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించడం మన సంస్కృతి, సాంప్రదాయాలను గురించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తెలుపాలన్నారు. బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, అనర్థాలను నివారించి వారి హక్కులను తెలియజేసేందుకు మానవ హక్కుల ప్రకటనలో స్త్రీ, పురుష సమానత్వాన్ని ప్రతిబింబించేలా మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడటం జరగాలన్నారు. లింగ అసమానతలు, విద్యా పోషణ చట్టపరమైన హక్కులు మొదలగునవి బాల్య వివాహం పై, వివక్ష పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిపి సురేష్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వరి, ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలం అప్పక్ పల్లి గ్రామ సమీపాన నిర్మించిన నూతన మెడికల్ కళాశాల ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం మెడికల్ కళాశాల సమావేశపు హాలు లో ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ 32 ఎకరాల స్థలంలో నిర్మించిన మెడికల్ కళాశాల చుట్టూ ప్రహరీ నిర్మించాలని, ఇంటర్నల్ రోడ్లు, ప్రధాన రహదారి నుంచి కళాశాల వరకు రోడ్డును వేయాలని టీజీఎంఐ డీసీ అధికారులకు సూచించారు. ఇటీవలే జిల్లా ఆస్పత్రి, మెడికల్ కళాశాలను పరిశీలించిన టీజీఎంఐ డిసి చీఫ్ ఇంజనీర్ దేవేందర్ కుమార్ మెడికల్ కళాశాల గ్రౌండ్ ఫ్లోర్ లో ఎంసిహెచ్ (మదర్ అండ్ చైల్డ్ హెల్త్) విభాగాన్ని ఏర్పాటు చేయాలని సూచించిన విషయాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాంకిషన్ జిల్లా కలెక్టర్ కు తెలిపారు. స్పందించిన



కలెక్టర్ స్టేట్ హెల్త్ డైరెక్టర్ ఆదేశాలను పాటించాలని, ఆ మేరకు గ్రౌండ్ ఫ్లోర్ లో ఎంసిహెచ్ విభాగానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను, పరికరాలను సమకూర్చాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎంసిహెచ్ కు ప్రధానంగా ఐసీయూ, క్యాజువాలిటీ, ఆక్సిజన్, నీటి వసతి, ఆపరేషన్ థియేటర్ కు ప్రత్యేకంగా ఒక జనరేటర్, గైనకాలజిస్ట్ లు, చిన్నపిల్లల వైద్య నిపుణులు అవసరమని కళాశాల ప్రిన్సిపల్ కలెక్టర్ కు వివరించారు. వీటితోపాటు సిటీస్కాన్ కూడా అవసరం ఉంటుందని ప్రిన్సిపల్ తెలిపారు. కళాశాల ఆవరణలోనే నర్సింగ్ కాలేజీకి, ఎంసిఎచ్ విభాగానికి సరిపడా నీటి వసతి కోసం ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించాల్సిన అవసరం ఉంటుందని ప్రిన్సిపల్ కలెక్టర్ ను కోరగా, మిషన్ భగీరథ పైప్ లైన్లు, ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ మిషన్ భగీరథ ఈఈని ఆదేశించారు. కళాశాలలో విద్యుత్ సౌకర్యం, జనరేటర్, సీసీ కెమెరాలను ఎక్కడెక్కడ అమర్చాలో పోలీసు, ట్రాన్స్ కో, మిషన్ భగీరథ, అగ్నిమాపక శాఖ అధికారులు సంయుక్తంగా పరిశీలన చేసి మూడు రోజులలోపు నివేదిక ఇవ్వాలని కలెక్టర్ సూచిం చారు. జిల్లా ఆస్పత్రి మందుల సరఫరాకు సంబంధించి కేవలం వంద పడకల సామర్థ్యానికే అనుమతి ఉందని, ప్రస్తుత జిల్లా ఆస్పత్రి 390 పడకల తో ఏర్పాటు చేస్తే అందుకు సరిపడా మందుల సరఫరా ఇండెంట్ పంపాల్సి ఉంటుందని జిల్లా ఆస్పత్రి సూపరింటిడెంట్ డాక్టర్ మల్లికార్జున్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించాలని కలెక్టర్ సూచించారు. వీటితోపాటు లాండ్రీ , పార్కింగ్, పోలీస్ అవుట్ పోస్ట్, టాయిలెట్ కాంప్లెక్స్, పోలీస్ పెట్రోలింగ్ తదితర అంశాల గురించి కళాశాల ప్రిన్సిపల్ సమావేశం లో ప్రస్తావించారు. వాటన్నిటికీ ఎంఐడీసీ అధికారులే ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. కళాశాలకు సంబంధించిన బస్సు రావడానికి సమయం పడుతుందన్నారు. అంతవ రకు ఆర్టీసీ బస్సు సౌకర్యం గురించి కళాశాల ప్రిన్సిపల్ ఆర్టీసీ డీఎం లావణ్య తో చర్చించారు. ఓపి వేళలలో ఆర్టీసీ బస్టాండ్ నుంచి కళాశాల లోపలికి బస్సులు నడిపించేలా చూడాలని ప్రిన్సిపల్ ఆర్టీసీ డిఎంను కోరారు. కళాశాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా బస్సు ఏర్పాటు చేసేందుకు అడ్వాన్స్‌గా డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని, ఓపీ సమ యానికి బస్సులను కళాశాల లోపలికి వచ్చేలా తాను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రయత్నిస్తానని డీఎం లావణ్య తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈనెల 26న బిఎల్ఎస్ (బేసిక్ లైఫ్ సపోర్ట్) శిబిర నిర్వాహన కోసం ఢిల్లీ నుంచి ప్రత్యేక బృందం వస్తుందన్నారు. నారాయణపేటలో ఏర్పాటు చేసే బిఎల్ఎస్‌కు ఆర్టీసీ కండక్టర్లు, డ్రైవర్లు, పోలీసు శాఖలో అత్యవసర సేవలు అందించే సిబ్బంది, మున్సిపల్ కార్మికులు సిబ్బందికి అవగా హన కల్పిస్తారని తెలిపారు. కళాశాల ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షెడ్యూలు ఖరారు కాకముందే అవసరమైన ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన చేయాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, ట్రాన్స్ కో ఎస్ ఈ ప్రభాకర్, ఆర్అండ్ బి డిఈ రాములు, సీఐ శివశంకర్, మెడికల్ కళాశాల వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

సీజ్ చేసిన ఇసుక మాయం..!

- చూసి చూడనట్లు వ్యవరించిన రెవెన్యూ అధికారులు
- దాదాపు ఇరవై టిప్పర్లు ఇసుక, రాత్రి రాత్రికి జేసిబి నుండి టిప్పర్ లో నింపుకుని తరలించినట్లు గ్రామస్తులు ఆరోపణలు



నవ తెలంగాణ - క్రిష్ణా

సిజ్ చేసిన ఇసుక మాయం అయినా సంఘటన నారాయణ పేట జిల్లా కృష్ణ మండలం పరిధిలోని ముడు మాల్ గ్రామ శివారులోని కృష్ణ నది ఒడ్డున డాంప్ చేసిన ఇసుక రాత రాత్రికి తరలించినట్లు అలహస్యంగా వెలుగు లో వచ్చిందని ఆ గ్రామానికి సంబంధించిన గ్రామస్తులు మంగళవారం తెలిపారు, కృష్ణ నదిలో అక్రమంగా జేసిబి నుండి నింపుకుని ట్రాక్టర్ ల ద్వారా నది ఒడ్డున పొలాల వద్దా డాంప్ చేసిన దాదాపు ఇరవై ట్రిప్పులు ఇసుక గ్రామస్థులు గుర్తించి ఉన్నత అధికారులు ద్రుష్టికి పిర్యాదు చేయ డంతో, గత నెల మైనింగ్ అధికారులు, మండలం రెవిన్యూ అధికారులు, ఇసుక ఉన్నా చోటు చేరుకొని సిజ్ చేసినట్లు ప్రకటించారు. సిజ్ చేసిన ఇసుక అక్కడే వారం రోజులు క్రితం ఉన్నా రెండు రోజులు క్రితం డాంప్ ఉన్నా ఇసుక, రాత రాత్రి గుట్టు చప్పుడు కాకుండా జేసిబి నుండి టిప్పర్ లో నింపుకుని తరలించినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సిజ్ చేసిన ఇసుక రెవిన్యూ అధికారులు తెలియకుండా ఎలా మాయం అవుతుంది, రెవిన్యూ అధికారులు కనుసన్నులో ఇసుక మయం అయినట్లు గ్రామస్తులు జిల్లా ఉన్నత అధికా రులు ద్రుష్టికి పిర్యాదు చేయనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు, సాధారంగా బడుగులు చిన్న చితక ఇళ్ల నిర్మాణం పను లు చేసేందుకు నది నుండి ఇసుక తరలించేందుకు రెవిన్యూ అధికారులు కార్యాలయం చుట్టూ ప్రధాక్షణలు చేసిన అను మతులు ఇవ్వని రెవిన్యూ అధికారులు, ఏకంగా అక్రమంగా డాంప్ చేసిన ఇసుకను అంతేకాక అధికారుల పర్యవేక్షణలో ఉన్న సిజ్ చేసిన ఇసుకను రాత రాత్రికి మాయం కావడం రెవిన్యూ అధికారులు ఉన్నట్టు లేనట్టా అని గ్రామస్తులు ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారు.

అనుమతులు లేకుండానే ఇసుక తరలింపు

నవతెలంగాణ -మరికల్

మరికల్ మండల కేంద్రంలోని ఎల్లిగండ్ల, వాగు నుంచి అక్రమ ఇసుక జోరుగా సాగుతున్న సంబంధిత శాఖ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. పగలు, రాత్రి, పూటఎల్లిగండ్ల, రాకొండ, జిన్నారం, పూసల్పాడు,వాగు నుండి ఇసుకను అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నా సంబంధిత శాఖ అధి కారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. రెవెన్యూ, పోలీస్ శాఖ వారు అక్రమ ఇసుక చోరీలను ఆపాలన్నారు. పేద ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఆన్‌లైన్ ద్వారా ఇసుక సరఫరా చేయాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.



ఘనంగా కలాం జయంతి

నవతెలంగాణ-ఊట్కూర్

భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో ని ప్రభుత్వ పాఠశాలలో మిసైల్ మెన్ ఆఫ్ ఇండియా అబ్దుల్ కలాం చిత్రపటాని పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్, చంద్రశేఖర్ ఉపాధ్యాయుల బృందం బన్నేష్, సత్యపాల్, కిషోర్ కుమార్, నాగరాజు,కిరణ్ కుమార్, గోపాల్, గజలప్ప, నరేష్, హర్షద్, కృష్ణవేణి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గుట్కా ప్యాకెట్ల పట్టివేత

నవతెలంగాణ- నారాయణపేట

మండల పరిధిలోని జాజాపూర్ గ్రామంలో మనోహర్ అనే వ్యక్తి తన కిరాణా షాపులో అక్రమంగా ప్రభుత్వ నిషేధిత అంబర్ జర్దా, గుట్కా ప్యాకెట్లు నిల్వ ఉంచి ప్రజలకు అమ్ముతున్నందున పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్, రూరల్ పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించి 5,370 రూపాయల విలువ గల గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నారు. పట్టుకున్న గుట్కా ప్యాకెట్లను పోలీస్ స్టేషన్ కు తరలించామన్నారు. మనోహర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రూరల్ ఎస్ఐ రాముడు ఒక ప్రకటనలో తెలిపారు.

బి ఆర్ అంబేద్కర్ అడ్మిషన్ గడువు పొడగింపు

నవ తెలంగాణ- నారాయణపేట

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం లో 1, 2 మరియు 3 సం లో చేరేందుకు అక్టోబర్ 30 వరకు గడువు పొడిగించినట్లు చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల లర్నర్ సపోర్ట్ సెంటర్ సమన్వయకర్త భాస్కర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరం అడ్మిషన్ పొందాలనుకున్న విద్యార్థులు తప్పనిసరిగా లెర్నర్ సపోర్ట్ సెంటర్ ను సంప్రదించగలరని సూచించారు.

గ్రామాలల్లో అక్రమరేషన్ వ్యాపారస్తులు ?



నవతెలంగాణ - మరికల్

మండల పరిధిలోని పూసల్ పడ్ గ్రామాలలో ప్రతి నెల,లబ్దిదారుల నుండి ప్రజా పంపిణీ రేషన్ బియ్యం రాజధానికి తరలిస్తున్న అక్రమ రేషన్ బియ్యానికి పాల్పడు తున్న వ్యాపారస్తులు పీ.డీ.ఎస్ రైస్‌ను అక్రమ రేషన్ దందాలో వ్యాపారులే కీలకంగా వ్యవహరి స్తున్నట్లు ప్రజలు భావిస్తున్నారు. దీంతో పాటు చుట్టు పక్కల గ్రామాల్లోని రేషన్ లబ్దిదారుల నుంచి అక్రమ వ్యాపారులు బియ్యాన్ని సేకరించి బడా వ్యాపారులకు అధిక లాభాలతో విక్రయిస్తు న్నారు. అధికారుల అండదండలతో ఒక గ్రూపుగా ఏర్పడి వ్యవహరిస్తూ వ్యాపారం సాగిస్తున్నారని ప్రజలు తెలిపారు. మరి కొందరు గ్రామాలలో పది రూపాయల ప్రకారం రేషన్ బియ్యం కొనుగోలుచేసి15 రూపాయలకు మధ్య దళారులకు విక్రయించి హైదరాబాద్ రాజధానికి, బడా వ్యాపారులకు 30 రూపాయలకు కిలో ప్రకారంగా చేరవేసి లక్షలు కూడ బెట్టుకుంటున్నారు. ఈ దందా ప్రతి నెల నడుస్తు న్నప్పటికీ,సంబంధిత శాఖాధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తా

రైతులకు ఇబ్బంది లేకుండా సహకరించడం జరుగు తుందని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ప్రత్యేకంగా నవ తెలంగాణకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణాలు తీసుకొని రైతులు సకాలంలో రుణాలు చెల్లించాలని కోరారు. దీర్ఘకాల రుణాలు తీసుకున్న వారు తిరిగి రుణాలను కట్టాలని సూచించారు. రైతులు వరి ధాన్యంను సరిగా ఎండబెట్టి తీసుకొని రావా లని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహ రి సహకారంతో త్వరలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేయడం జరుగుతుం దన్నారు.

నవతెలంగాణ -ఊట్కూర్

-ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి

నవతెలంగాణ : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం. పరిధిలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి. ఎంత మంది డైరెక్టర్లు ఉన్నారు. ?

పీఏసీఎస్ చైర్మన్ : గ్రామాలు ఉన్నాయి చైర్మన్ కు కలుపుకొని 13 మంది డైరెక్టర్లు ఉన్నారు.

నవతెలంగాణ : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు ఎలాంటివి లావాదేవీలు జరుగు తున్నాయి. ?

పీఏసీఎస్ చైర్మన్ : రైతులకు పంటలపై రుణాలు ఇవ్వడం జరుగుతుంది. పంట రుణాలు మాఫీ అయిన రైతులకు మళ్ళీ కొత్త రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు కొత్త పాస్ బుక్కులు ఉన్నవారికి రుణాలు ఇస్తాం.

నవతెలంగాణ : ఎంతమంది రుణాలు తీసుకున్నారు ఎంత మం దికి ఎన్ని మాఫీ అయ్యాయి ?

పీఏసీఎస్ చైర్మన్ : మూడు విడుదలగా 283 మంది రైతులకు రుణమాఫీ జరిగింది. వాటికను ఒక కోటి 26 లక్షలు మాఫీ చేశాం. మళ్లీ రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటికీ 60 మంది రైతులకు రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు రైతులు రుణాలు కావాలని తమ సిబ్బందికి సంప్రదిస్తే రుణాలు ఇవ్వడం జరుగు తుందన్నారు.

నవతెలంగాణ : ఇంకా ఎంతమందికి రుణమాఫీ కావాల్సింది ఉంది. ?

పీఏసీఎస్ చైర్మన్ : 612 మందికి రుణమాఫీ జరగలేదని దశలవారీగా రుణమాఫీ జరుగుతుంది.

నవతెలంగాణ : దీర్ఘకాల రుణాలు ఎన్ని ఉన్నాయి?

పీఏసీఎస్ చైర్మన్ : 154 మంది రైతులు దీర్ఘకాల



రుణాలు తీసుకున్న వారు ఉన్నారు, వీటిగ్గానూ దాదాపు ఒక కోటి 9 లక్షల రూపాయలు రావాల్సింది.

నవతెలంగాణ : రైతులకు కొత్త రుణాలు ఇస్తున్నారా. ?

పీఏసీఎస్ చైర్మన్ : కొత్త రుణాలు కావలసిన రైతులు కార్యాలయంలో సిబ్బందికి సంప్రదిస్తే కొత్త రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

నవతెలంగాణ : వరి కొనుగోలు కేంద్రాలు ఎప్పుడు ప్రారంభం చేస్తున్నారు. ?

పీఏసీఎస్ చైర్మన్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మక్తల్ నియోజ కవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సహకారంతో త్వరలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాం.

నవతెలంగాణ : ఎన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాట్లు చేస్తున్నారు. ?

పీఏసీఎస్ చైర్మన్ : మండలంలో ఐదు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు త్వరలో ప్రారంభం చేయటం జరుగుతుంది. అందులో ఊట్కూర్, పెద్ద జట్రం, చిన్న పొర్ల, పులిమామిడి, తిప్రస్ పల్లి, గ్రామలాల్లో వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు.

నవతెలంగాణ : రైతుల కోసం గని బ్యాగ్స్ వచ్చాయా లేదా వస్తే ఎప్పుడు వస్తున్నాయి. ?

పీఏసీఎస్ చైర్మన్ : సీజన్ ప్రారంభమైన వెంటనే గని బ్యాచ్ వస్తాయి. దాదాపు అంచనా 65 వేల గని బ్యాగ్స్ అవసరం ఉంటాయి.

నవతెలంగాణ : గతంలో వరి కొనుగోలు చేసినప్పుడు ఏమైనా ఇబ్బందులు రైతులు, సిబ్బంది గాని ఎదుర్కొన్నారా. ?

పీఏసీఎస్ చైర్మన్ : రైతుల గాని సిబ్బందికి గాని ఎలాంటి ఇబ్బందులు జరగలేదు. రైతులకు అందుబాటులో ఉండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు.

నవతెలంగాణ : వరి కొనుగోలు చేసిన తర్వాత ఎన్ని రోజులకు వారి అకౌంట్లో డబ్బులు వస్తున్నాయ ?

పీఏసీఎస్ చైర్మన్ : వరి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత రెండు .మూడు. రోజులకు వారి అకౌంట్లో డబ్బులు జమ అవుతాయన్నారు

నవతెలంగాణ : రైతులకు మీరు ఇచ్చే సూచనలు ఏమిటి. ?

పీఏసీఎస్ చైర్మన్ : ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తాం. రైతులకు ఇబ్బందులు లేకుండా రాబోయే రోజుల్లో వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో తీసుకున్న రుణాలు చెల్లించాలి. రైతులు వరి ధాన్యంలో ఎండబెట్టి తీసుకొని రావాలన్నారు.



ఘనంగా మహిళా దినోత్సవం

నవతెలంగాణ-గట్టు

మండలంలో మాచర్ల గ్రామంలో మంగళవారం మహిళా సంఘం జిల్లా లీడర్ లావణ్య ఆధ్వర్యంలో గ్రామీణ మహిళ దినోత్సవం నిర్వహించారు. అనంతరం డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఇవాళ్లర్పించారు. అనంతరం కూలీ పని చేస్తున్న మహిళలకు, మల్టీపర్పస్ వర్కర్స్ మహిళలకు గ్రామ సంఘం మహిళ అధ్యక్షులు శాలవతో సన్మానించారు. అనంతరం టీవీవీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జీ.నరసింహులు మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మహిళలే వెన్నుముకగా ఉన్నారన్నారు. 70శాతానికి పైగా పనులు చేసినప్పటికీ మహిళలకు భూమి హక్కులు లేవు గ్రామీణ మహిళలకు విద్య పోషణాహారం, వైద్య సదుపాయాలు అందుబాటులో లేవన్నారు. పైగా వారిపై పనిచేసే స్థలాల్లోనూ, కుటుంబంలోనూ హింస, లైంగిక, దోపిడీ దాడులు జరుగుతున్నాయన్నారు. ప్రపంచీకరణ ప్రైవేటీకరణ విధానాల కారణంగా పారిశ్రామిక రికార్డులు కూడా భూములు కేటాయింపుల వల్ల గ్రామాల్లో పేద ప్రజలు తమ భూముల నుండి నిర్వాసితులు అవుతున్నారు. కొన్ని ఆదివాసి ప్రాంతాలలో జీవనోపాధి లేక మహిళలు వ్యభిచారంలోకి నెట్టు వేయబడుతున్నారన్నారు. గ్రామాభివృద్ధిలోనూ, ఆహార భద్రతను మెరుగుపరచడం గ్రామీణ పేదరికన్ని తొలగించటంలోనూ ప్రత్యేకించి సీడ్ కూరగాయల విత్తనోత్పత్తిలో పోషిస్తున్న కీలకమైన పాత్రను పంట సంరక్షణ సాగులోనూ, పశుపోషణ, పెరటి, కోళ్ల పెంపకం, అటవీ ఫలసాయ సేకరణ, చేపల పెంపకం, శుద్ధి అమ్మకాలు, చేనేత మొదలైన గ్రామీణ వ్యవస్థలో ప్రధాన భూమిక పోషిస్తున్నారన్నారు. అయితే వీరికి ఆయా జీవనోపాధులల్లో నిర్ణయ అధికారం, ఆస్తి హక్కులు, ఆదాయంపై నియంత్రణ అనేవి లేవు. పురుషులతో సమానంగా పనిచేసినప్పటికీ సెవెంత్ పే కమిషన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నివేదిక ఆధారంగా ఒక్క రోజు వేతనం రూ.850 స్త్రీ, పురుషులకు సమాన వేతనాలు లభించడం లేదన్నారు. ఉత్పత్తిలో ప్రధానంగా పాలుపంచుకుంటున్నది దళిత, బహుజన, ఆదివాసి, మహిళలే అన్నారు. ప్రపంచంలో ఉత్పత్తి అవుతున్న ఆహారంలో సగానికి పైగా ఈ చిన్న, సన్నకారు రైతు కుటుంబాలు, భూమిలేని కుటుంబాల మహిళలే ఉత్పత్తి చేస్తున్నారన్నారు. మహిళలు పనిచేయనిదే దేశానికి తిండి ఉండదని అందరూ గుర్తించాలి. ఐక్యరాజ్య సమితి 2008లో అక్టోబరు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రామీణ మహిళ దినోత్సవంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సంఘం లీడర్ మహేశ్వరి, మండల సంఘం అధ్యక్షురాలు నర్సమ్మ, కేశమ్మ మహేశ్వరి, శృతి, జయమ్మ, మహిళలు పాల్గొన్నారు

రంజిత్ కుమార్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ - ధరూర్

దళిత జర్నలిస్టు ఫోరం తెలుగు రాష్ట్రాల సలహాదారునిగా పాల్వాయి ఎస్.రంజిత్ కుమార్ నియమించినట్లు దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపకులు అధ్యక్షులు కాశపోగు జాన్ తెలిపారు. మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్ ఆధ్వర్యంలో పాల్వాయి ఎస్.రంజిత్ కుమార్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం జాన్ మాట్లాడుతూ కమిటీ సభ్యుల ఏకగ్రీవ తీర్మానం మేరకు తెలుగు రాష్ట్రాల దళిత జర్నలిస్టు ఫోరం సలహాదారునిగా పాల్వాయి ఎస్.రంజిత్ కుమార్‌ని నియమించి, నియామక పత్రం అందజేశామన్నారు. దళిత జర్నలిస్టు ఫోరం కమిటీకి రంజిత్ కుమార్ కమిటీకి అందించిన సేవలను గుర్తిస్తూ, రాష్ట్ర సలహాదారునిగా నియమించామన్నారు. పాల్వాయి ఎస్.రంజిత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర దళిత జర్నలిస్ట్‌ల సమస్యలపై పనిచేస్తూ, జర్నలిస్ట్‌లకు అందాల్సిన వివిధ అభివృద్ధి పట్ల పనిచేస్తానన్నారు. అనంతరం కమిటీ సభ్యులకు దళిత జర్నలిస్టు ఫోరం బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు, జర్నలిస్ట్ రాముడు, దళిత జర్నలిస్ట్ ఫోరమ్ కమిటీ సభ్యులు దర్జెన్న, రజినీకాంత్, కిరణ్, విజయ్ భాస్కర్, ఎస్.తిరుమలేష్ పాల్గొన్నారు.

వాల్మీకి దేవాలయ నిర్మాణానికి విరాళం



నవతెలంగాణ-గట్టు

మండలంలోని తుమ్మల చెరువు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న నూతన వాల్మీకి దేవాలయ నిర్మాణానికి, తన వంతు సహాయంగా రూ.51వేలు వాల్మీకి కుల పెద్దలకు కమిటి సభ్యులకు నగుదును జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు బలిగేర హనుమంతు నాయుడు అందజేశారు. అనంతరం కమిటి సభ్యులు వాల్మీకి నాయకులు బాసు హనుమంతు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మోనేష్, శేఖర్ నాయుడు, చిన్నొపాడు వెంకటేష్, తిరుమలేష్, రాము, వీరేష్, రాజు నాయుడు, పచ్చర్ల శ్రీనివాసులు, వాల్మీకి నాయకులు మాజీ సర్పంచ్ గట్టన్నా, మాజీ ఎంపీటీసీ బుడ్డన్న, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు, రామకృష్ణ, నరేష్, సురేష్, మండల, గ్రామ వాల్మీకి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతు నేస్తంపై వీడియో కాన్ఫరెన్స్



నవతెలంగాణ-మల్దకల్

మండల కేంద్రంలోని రైతువేదికలో ఉదయం 10గంటల నుండి 12 గంటల వరకు వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులకు వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా అవగాహనలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ పరికరాలు కలిగిన రైతు వేదికల నుండి రైతులకు నేరుగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలచే అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు సంగీత లక్ష్మి, వ్యవసాయ అధికారి రాజశేఖర్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సోదరులున్నారు.

కిషోర్ బాలికల అవగాహన సదస్సు



నవతెలంగాణ-గట్టు

మండల కేంద్రంలోని మహిళా సమైక్య భవనంలో ఏపీఎం సాంబశివుడు ఆధ్వర్యంలో సీసీలకు గ్రామ బుక్ కీపర్‌లకు కిషోర బాలికలపై బాలల హక్కుల పై ట్రైనింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా ఎంవీ ఫౌండేషన్ గట్టు మండల ఇన్చార్జ్ సదానందం మాట్లాడుతూ కిశోర బాలికలకు సమాజంలో ఆడపిల్లల హక్కుల గురించి వైద్య విద్యా సమానత్వం సమాన సమైక్య గురించి భద్రత, పోషణ, సాధికారత, ఆరోగ్యం, కౌమారులు వీటి గురించి ట్రైనింగ్‌లో తెలియజేశారు. అంతేకాకుండా ప్రతి ఆడపిల్లకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే పెళ్లిళ్ల చేయాలన్నారు. ఇప్పుడున్న సమాజంలో ఆడపిల్లలకు 14 నుంచి 15 సంవత్సరాల దాటిన వెంటనే పిల్లిలు చేస్తున్నారు. కనుక అలా కాకుండా మోటివేషన్ చేసి వారి యొక్క పిల్లల యొక్క తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. చిన్న వయసులో పెళ్లిళ్ల చేసి రాబోయే రోజులకు పిల్లలు అనార్థళ ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయని తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీఎం సాంబశివుడు, డీపీఎం రుతమ్మ, కిశోర బాలికల కన్వీనర్ రజిత, సీసీలు, వీఓఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ జమ్ములమ్మ శతకం పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-జోగులాంబ గద్వాల



శ్రీ జమ్ములమ్మ శతకం పుస్తకాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ మంగళవారం తమ ఛాంబర్‌లో విద్వద్గద్వాల సాహిత్య కళా వేదిక ఆధ్వర్యంలో వారణాసి నాగేశ్వరాచారి రచించిన శ్రీ జమ్ములమ్మ శతకంను ఆవిష్కరించారు. అనంతరం నాగేశ్వరాచారి శాలువా బొకేతో అభినందించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లా డుతూ శ్రీ జమ్ములమ్మ శతకంపై మాట్లాడుతూ తెలుగు భాష యొక్క పట్ల ఆకర్షణను పెంచడానికి ఇలాంటి రచనల కీలకంగా ఉంటాయని తెలిపారు. యువత, విద్యార్థులు ఇలాంటి శతకాలను చదవడం ద్వారా భాషపై ఉన్న జ్ఞానాన్ని, ఆధ్యాత్మిక చింతనను మరింతగా పెంపొందించుకోగలరన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు బోరవెల్లి పవన్ కుమార్ హరి నాగభూషణం, అసిస్టెంట్ ప్రొఫెసర్ రామన్ గౌడ్, భీమ్ సీన్ రావు, కవులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు త్వరగా పూర్తి చేయాలి

- కలెక్టర్ బి.యం.సంతోష్

నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

గ్రామ పంచాయితీ స్థాయిలో పెండింగ్ ఉన్న ఎల్ఆర్ ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌నందు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామీణ స్థాయిలో ఉన్న ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ప్రతి రోజు కనీసం 25 దరఖాస్తులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, వారం రోజుల్లో 250 దరఖాస్తులు పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులు పరిశీలన సమయంలో ప్రభుత్వ భూమి, కోర్టు కేసులు, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందా అనే అంశాన్ని తప్పని సరిగా పరిశీలించాలని సూచించారు. వారానికి మూడు రోజులు తప్పని సరిగా క్షేత్రస్థాయి లో తిరిగి భూమి వివరాలు గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దరఖాస్తుల పరిశీలనలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. మండలస్థాయిలో ఎంపీఓలు, గ్రామస్థాయిలో కార్యదర్శులు, ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు టీంములుగా ఏర్పడి క్షేత్ర స్థాయిలో పరిశీలించాలన్నారు. ప్రతి దరఖాస్తు సమగ్రంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లు జరగకుండా వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి శ్యాంసుందర్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి శ్రీనివాస రావు, ఎంపీఓలు, ఇర్రిగేషన్ ఏఈలు, ఆర్ఐలు పాల్గొన్నారు.





ఉపాధ్యాయులు బాధ్యతయుతంగా పనిచేయాలి : కలెక్టర్

నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లాలో కొత్తగా ప్రభుత్వ ఉద్యోగులుగా నియామకమైన స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఉపాధ్యాయుల కేటాయింపు ప్రక్రియను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులకు ప్రాధాన్యత అక్రమంగా అవసరమైన పాఠశాలలకు కేటాయించడం జరుగుతుందన్నారు. మెరిట్ ఆధారంగా ఆన్‌లైన్ పద్ధతిలో పూర్తి పారదర్శకతతో కేటాయింపులు నిర్వహించామన్నారు. ఇప్పటికే నియామక పత్రాలు అందుకున్న ఉపాధ్యాయ అభ్యర్థులు కేటాయించిన పాఠశాలలో బుధవారం విధులకు ఖచ్చితంగా హాజరు కావాలన్నారు. కేటాయింపులు అనంతరం ఎలాంటి సిఫారసులకు తావులేదని, ఉపాధ్యాయులందరూ తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, రాబోయే పరీక్షలలో మంచి ఫలితాలు సాధించి జిల్లాను మొదటి వరుసలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు. సందర్భంగా ఎంపికైన ఉపాధ్యాయులందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగారావు, జడ్పీ సీఈఓ కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు అబ్దుల్ కలాం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఆదర్శప్రాయుడు అబ్దుల్ కలాం అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో బాపుబాటలో సత్యశోధన పాదయాత్రలో భాగంగా బాపుబాటలో సత్యశోధన పాదయాత్ర ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ కన్వీనర్ డాక్టర్ విజయకుమార్ అలంపూర్ నుండి అచ్చంపేట ఉమామహేశ్వరం వరకు 100 రోజులు, 1000 కిలో మీటర్లు బాపు బాటలో సత్యశోధన పాదయాత్రలో భాగంగా మంగళవారం గద్వాల జిల్లా కేంద్రం చేరుకుంది. గద్వాల జిల్లా కేంద్రంలో పాదయాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన పాదయాత్ర ర్యాలీలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. కన్వీనర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో విద్యార్థులు చెడు మార్గాలకు వ్యసనం అవుతున్నారు. వాటిని మలుపుల కొరకు విద్యార్థులలో వారి తల్లిదండ్రులను ప్రజలలో చైతన్యం తీసుకోచ్చే విధంగా ఈ వ్యసనాలకు బలికాకుండా మంచి నడవడిక చదువు జ్ఞానం వంటి వాటిపై దృష్టి సాధించి భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా నేటి బాలలు రేపటి పౌరులుగా దిగాలని లక్ష్యంతో ఈ యాత్రను నేను 1000 కిలో మీటర్ల వరకు చేయాలని సంకల్పించి ప్రారంభించారు. గద్వాల ఎమ్మెల్యే సహకారంతో మంగళవారం జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కొంతమంది నాయకులు గాంధీజీని చంపిన వారికి కూడా ప్రోత్సహిస్తున్నారు ఇది చాలా బాధాకరమైన విషయమన్నారు. స్వాతంత్ర సమరయోధుడు ఉద్యమంలో గాంధీజీ ముందు ఉండి ఉద్యమాన్ని నడిపించి మనకు స్వతంత్రం వచ్చే విధంగా కృషి చేశారు. 70 సంవత్సరాలు స్వతంత్ర భారతదేశంలో సమాజంలో యువత తప్పుడు దారి వెళుతున్నారు. కొంతమేరకైనా యువతలో ఈ పాదయాత్ర ద్వారా మార్పు చెందుతుంది. ఈ పాదయాత్ర కు ఫలితం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, పాల్వాయి లక్ష్మీనారాయణ ఉన్నారు.

నేటి యువతకు ఏపీజే అబ్దుల్ కలాం ఆదర్శప్రాయుడని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి జి వేణుగోపాల, మాజీ ఎంపీపీ విజయ్, వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గట్టు : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కేఎస్‌డీ రాజు ఆధ్వర్యంలో భారత మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రాజగోపాల్, మహేష్, రంగస్వామి, రఘు, భరత్, శ్రీజ, సుప్రజ, శేఖర్, అంజి, గోపాల్, రమేష్, మోహన్, నరసింహ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మల్దకల్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రామాంజనేయులు గౌడ్ ముందుగా ఆయన చిత్రపటానికి పూజా నివాళ్ల అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలం ఎలాంటి స్వార్థం లేకుండా దేశం కోసం తన జీవితాంతం శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందుకు నడిపిన వ్యక్తి అబ్దుల్ కలాంఅని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు దేశం మీ సెల్ఫ్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు ఇచ్చిందని అది మాత్రమే కాదు భారత రాష్ట్రపతి, పద్మ విభూషణ్ లాంటి అనేక అవార్డులు పదవులు పొందిన వ్యక్తి అని తెలిపారు. సాధారణ మారుమూల తమిళనాడులోని రామేశ్వరంలో జన్మించి కష్టపడి చదివి తన జ్ఞానాన్ని శాస్త్ర సాంకేతిక రంగంవైపు మళ్ళించి క్షిపణులు తయారీలో, అంతరిక్ష పరిశోధనలలో ఆయన సేవలు చేశారని కొనియాడారు. చివరికి ఆయన సిలాంగులోని విద్యాసంస్థలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తూనే గుండెపోటుతో మరణించాడన్నారు.





ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వహించాలి

- ఎస్పీ టి. శ్రీనివాస రావు
- గ్రామాలలో క్రైం ప్రివెన్షన్ పై దృష్టి పెట్టాలి

నవతెలంగాణ-జోగులాంబ గద్వాల



వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం ఎస్పీ టి.శ్రీనివాస రావు గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ సందర్శించి స్టేషన్ రికార్డ్స్, పోలీస్ స్టేషన్ పరిసరప్రాంతాలను పరిశీలించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందితో ముఖాముఖి నిర్వహించారు. పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయని తెలుసుకొని సర్వీస్‌కు సంబంధించిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. విధినిర్వహణలో పోలీస్ అధికారులు సిబ్బంది పోటీపడి విధులు నిర్వహించాలని, అంకిత భావంతో విధులు నిర్వహించే వారికి రివార్డులు అవార్డులు ప్రతినెలా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎవరికీ కేటాయించిన విధులు వారు బాధ్యతా నిర్వహించాలని, సిబ్బంది యొక్క వివరాలు, వారు నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. వర్టికల్ వారిగా అధికారులు సిబ్బంది విధులు నిర్వహించాలని ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రజలతో, పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని ఫిర్యాదుదారులందరికీ ఒకే రకమైన సేవలు అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ జిల్లా పరిధిలోనే ఉండి విధులు నిర్వహించాలని, సమయం దొరికినప్పుడు ఫ్యామిలీతో సంతోషంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ప్రతిరోజు పోలీసు అధికారులు సిబ్బంది సమయం దొరికినప్పుడు వ్యాయామం, యోగ, ధ్యానం, వాకింగ్ చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండి, మంచి క్రమశిక్షణ సమయపాలన పాటించాలని లీడర్‌షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఇంప్లిమెంటేషన్‌ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏ తరహా కేసులు ఎక్కువ నమోదవుతున్నాయి అడిగి తెలుసుకున్నారు. గత మూడు సంవత్సరాల నుండి నమోదవుతున్న కేసుల గురించి కంపారిటివ్ స్టేట్మెంట్ ను పరిశీలించి, అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్‌లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. రౌడీలు, కేడీలు, సస్పెక్ట్స్ మరియు సంఘ విద్రోహ శక్తులపై నిరంతరం నిఘా ఉంచి, వారి కదలికలను గమనించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. విధినిర్వహణలో రోల్ క్లారిటీ, గోల్ క్లారిటీ ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని సూచించారు. ప్రజల రక్షణ గురించి ఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు, సిసీటిఎన్ఎస్ ప్రతి ఫైల్ ను ఏ రోజుకు ఆ రోజు అప్డేట్ చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. యఫ్ఐఆర్‌లను, సిడిఎఫ్, పార్ట్-1, పార్ట్-2 రిమాండ్ సిడి, ఛార్జ్ షీట్, కోర్టు డిస్పోజల్ ఆన్‌లైన్‌లో ప్రతి రోజు ఎంటర్ చేయలని ఆదేశించారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి క్రైమ్ రేటు తగ్గించాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇంస్టిగేషన్ ఉండాలని కేసుల లో శిక్షల శాతం పెంచాలని సూచించారు. అధికారులు సిబ్బంది ప్రొయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. గ్రామాలలో పూర్తి సమాచారాన్ని విపిఓ పోలీస్ అధికారులు తెలుసుకొని ఉండాలని, వారంలో రెండు మూడు సార్లు సంబంధిత గ్రామాలను సందర్శించి ప్రజలకు ఉన్న సమస్యలపై ఆరా తీయాలన్నారు. సైబర్ నేరాల గురించి, మాదక ద్రవ్యాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాల గురించి యువతకు అవగాహన కల్పించాలన్నారు. పాత కొత్త నేరస్థులపై నిఘా ఉంచాలని, గ్రామాలలో జరిగే నేరాలను ముందస్తుగా పసి గట్టి సంబంధిత అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, గద్వాల ఇంచార్జి సీఐ నాగేశ్వర్ రెడ్డి, ఎస్సై శ్రీకాంత్, పిఎస్సైలు వెంకటేష్, స్వాతి, సిబ్బంది పాల్గొన్నారు.